## తెప్పపై ఆండాళ్ సమేత కృష్ణస్వామివిహారం



తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త: గోవిందరాజస్వామి ఆలయ వార్షిక తెప్పోత్సవాల్లో నాల్గవరోజు గురువారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామి భక్తులను కటాక్షించారు. సాయంత్రం 6.30గంటలకు తెప్పపై ఏడుచుట్లు విహరించి భక్తులకు అభయమిచ్చారు. పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఎఈఓ నారాయణచౌదరి, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనంజయ,అర్చకులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## జిల్లా కలెక్టర్‌చే ఇ - సైకిళ్ల పంపిణీ పరిశీలన

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పంతో పాటు చిత్తూరు జిల్లాలో పర్యావరణ హితమైన ఇ - సైకిళ్లను ప్రజలకు రాయితీతో అందిస్తున్న విషయం విదితమే. ఈ సైకిళ్ల కోసం సుమారు 5555మంది దరఖాస్తు చేసుకోగావారికి గురువారం నుంచి కుప్పంలో పంపిణీ చేపట్టారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ దగ్గరుండి సైకిళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నారు. మహారాష్ట్రకు చెందిన మోటరాడ్ సంస్థ రూపొందించిన ఇ - సైకిళ్లను ఒకే విడత 24గంటల్లో 5555 మందికి పంపిణీ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకోనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత , పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# సీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా.. సిఎం అడుగులు!!

### జూన్ నాటికి కృష్ణమ్మ చిత్తూరుకు .. రైతుల కళ్లల్లో వెల్లివిరుస్తున్న ఆనందం !!
### కుప్పాన్ని మోడల్ నియోజకవర్గంగా మలచేలా చర్యలు !!



కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త

రాయలసీమ జిల్లాలను సస్యశ్యామల ం చేయడమే లక్ష్యంగా సిఎం చంద్రబాబునాయుడు ముందుకుసాగుతున్నారు. రైతుల కష్టాలను రైతుబిడ్డగా తీర్చుతున్నారు. ఒకప్పుడు కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సీమ జిల్లాల్లో రైతులు పంటసిరులు పండించేందుకు గాను ఆయన అపర భగీరథప్రయత్నం చేస్తూ సఫలీకృతమయ్యారు. రాష్ట్రంలోనే చివరి నియోజకవర్గం అయిన కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చి 'చరిత్ర' సృష్టించారు. రాయలసీమ జిల్లాలను ఉద్యానవన పంటల హబ్‌గా మార్చేందుకు ఆయన చొరవ చూపుతున్నారు. ఇప ్పటికే 40టిఎంసిల కృష్ణాజలాలను సీమకుతీసుకువచ్చిన సిఎం చంద్రబాబు మును ్ముందు మరో 10టిఎంసిల నీళ్లు తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, హిందూపురం జిల్లాలతో పాటు అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి,తంబళ్లపల్లి, పుంగనూరు, చిత్తూరు జిల్లాలోని పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు హంద్రీ-నీవా కాలువల ద్వారా కృష్ణాజలాలు తీసుకువచ్చారు. వచ్చే జూన్ నాటికి చిత్తూరు నియోజకవర్గంకు సైతం నీరందించాలనే దిశగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మరో పక్క గాలేరు - నగరి ప్రాజెక్టు ద్వారా తూర్పు నియోజకవర్గాలకు పూర్తిస్థాయిలో నీర ందించేలా చర్యలు చేపడుతున్నారు. చిత్తూ_రు జిల్లాకు గండికోట నుంచి సైతం జలాలు తెచ్చేలా యాక్షన్ ప్లాన్ రూపొందించారు.

**కరువు నేలల్లో కృష్ణమ్మ పరవళ్లు :** పడమటి నియోజకవర్గాల్లో ఒక్కోసారి సాధారణ వర్షపాతం కూడా నమోదయ్యేది కాదు. దీంతో ఆయా ప్రాంతాలు కరువు మండలాలుగా గుర్తించబడేవి. సిఎం చంద్రబాబు ఒక్క కుప్పం బ్రాంచ్ కెనాల్‌కే సుమారు 3500కోట్ల దాకా ఖర్చు చేసి కుప్పానికి నీరు తెచ్చారు. ప్రస్తుతం మదనపల్లి, పు ంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో చెరువులు జలకళ సంతరించుకున్నాయి. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.

రైతులు..ప్రజల కళ్లల్లో ఆనందం : ఇదివరకు చుక్కనీరు లేక బీరుబాడిన చెరువులు నేడు కృష్ణాజలాలతో నిండి ప్రవహిస్తుండడంతో రైతులు, ప్రజల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఆయా గ్రామాల్లో చెరువులు నిండిన వేళ కృష్ణమ్మకు జలహారతులు పట్టడం, పూజలు నిర్వహించడం చేస్తున్నారు. ఇప్పటికే సిఎం చంద్రబాబు ఆదేశాలతో కుప్పం ప్రాంతంలో 125 చెరువులు పూర్తిస్థాయిలో నిండి జలకళ సంతరించుకున్నాయి.

**కుప్పాన్ని మోడల్‌నియోజకవర్గంగా మార్చేలా :** తన సొంత నియోజకవర్గం కుప్పంను దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా మలచేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారు. ఇదివరకే 2203కోట్లతో ఏడు భారీ పరిశ్రమలకు శ ంకుస్థాపన చేశారు. మున్ముందు మరిన్ని భారీ పరిశ్రమలరాకతో ఇక్కడి యువతకు భారీగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు సైతం చర్యలు చేపట్టారు. వీటితో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం, మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 2029నాటికల్లా కుప్పం రూపురేఖలు మార్చేందుకు సిఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తూ నిధులు మంజూరు చేస్తున్నారు. కుప్పంలో అభివృద్ధి అంటే 2024కు ముందు ఆ తర్వాత అనేలా ఇక్కడ అభివృద్ధి పనులు వేగవంతం చేయిస్తున్నారు.

## కన్నుల పండువగా గ్రామోత్సవం





శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రబాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం భీష్మఏకాదశి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోపల వెలసిన గురుదక్షిణామూర్తికి విశేషాభిషేకాలు జరుగుతుండగా మరో వైపు స్వామి అమ్మవార్లు,సుబ్రమణ్యం స్వామిలను అ లంకార మండపంలో చక్కగా అలంకరించి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఆలంకార మండపంలో చక్కగా సూరి,రాజేష్ గురుకుల్స్ ముస్తాబు చేసి గ్రామోత్సవానికి తరలించారు. ఆలయ ఇన్సెపెక్టర్ వెంకటస్వామి, దఫేదార్ రాజా వెంటరాగా ఉభయదారులు టివిఎస్ ప్రసాద్,విద్యాలత,నరసింహారావులు వెంట రాగా గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. తేరువీధి,నెహ్రూవీధి, సినిమావీధిల మీదుగా సుబ్రమణ్యం స్వామి ఆలయం వద్దకు చేర్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ స్వామి అమ్మవార్లు గాంధీవీధి, కొత్తపేట,ఎస్‌డికె నగర్,పూసల వీధి, తదితర ప్రాంతాలకు చెందిన భక్తుల నుంచి హారతులు,పూజలందుకున్నారు. తరువాత సాయంత్రం స్వామి అమ్మవార్లను నగరివీధి, బజారువీధుల మీదుగా ఆలయానికి చేర్చారు.

## నేటినుంచి సిఎం చంద్రబాబు కుప్పం పర్యటన

కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేటి నుంచి మూడు రోజుల పాటు తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటి ంచనున్నారు. పర్యటనలో భాగంగా శనివారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్దిదారులకు నేరుగా పంపిణీ చేయనున్నారు. అలాగే బహిరంగసభలో పాల్గొనడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అలాగే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందుకోనున్నారు. చివరగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేయనున్నారు. సిఎం కుప్పం పర్యటన వివరాలిలా.. 30వతేది మధ్యాహ్నం 12.15గంటలకు గుంటూరునుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 2గంటలకు గుడుపల్లె మండలంలోని అగస్త్య ఫౌండేషన్‌కు చేరుకుంటారు. అక్కడ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యా హ్నం 3గంటలకు కుప్పంలో స్వర్ణనవదశ కేంద్రం, కోవర్కింగ్ సే ్పస్‌లను ప్రారంభించారు. సాయంత్రం 4.30గంటలకు కంగుంది చేరుకుని అక్కడ వంద అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. సాయంత్రం 5.55గంటలకు కడపల్లిలోని స్వగృహం చేరుకుంటారు. 31న ఉదయం 10గంటలకు బెగ్గిలపల్లికి చేరుకుని అక్కడ లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసి వారితో మాట్లాడతారు. 10.40గంటలకు తుమ్మిశి ఎపి మోడల్ స్కూల్ వద్ద ప్రజావేదిక బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడే 5555 ఇ-సైకిళ్ల పంపిణీకి సంబంధించి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకుంటారు. 2గంటలకునుంచి సాయంత్రం 5గంటల దాకా స్టాళ్లను పరిశీలిస్తారు. సాయంత్రం 5గంటలకు స్వగృహం చేరుకుంటారు. ఫిబ్రవరి 1న 10గంటలకు మోడల్ స్కూల్ సమీపంలో పార్టీ శ్రేణులతో సమావేశం అవుతారు.

## అధికారుల నిర్లక్ష్యం: యువకుడు బలి

ఏర్పేడు, జనవరి 29 ప్రబాతవార్త



మండలంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ఓ యువకుని ప్రాణాన్ని బలి తీసుకుంది. గురువారం వెలుగుచూసిన సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోబాక పంచాయతీ కుప్పయ్య కండ్రిగకు చెందిన కేశవులు కుమారుడు ఆరూరు వెంకటరమణఅనే అజయ్‌కుమార్(22) డిగ్రీ చదువుకుంటున్నాడు. ఖాళీ సమయాల్లో తండ్రికి చేదోడు వాదోడుగా పొలం పనులు ఇంటి పనుల్లో సహాయం అందించే వాడు. విద్యుత్ శాఖకు సంబంధించిన 11 కెవి ట్రాన్స్‌ఫార్మర్ కింద పంట కాలువ ఉంది. ఇక్కడ విద్యుత్ లైన్లు చేతికందుతాయి. ఈ విద్యుత్ లైన్ తగిలి షాక్ గురైన వెంకటరమణ మృతి చెందినట్లు సమాచారం. మృతదేహాన్ని శ్రీకాళహస్తిలో పోస్టు మార్టం నిర్వహించారు. ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలనీ పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పేడు మండల కార్యదర్శి సర్దార్ శివకుమార్ అన్నారు.

## ఎమ్మెల్యే శ్రీధర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



రైల్వే కోడూరు జనవరి 29(ప్రభాతవార్త)

రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అనే కామపిశాచిని వెంటనే రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు అన్నారు. గురువారం పెనగలూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మండల ఇన్చార్జిలతో పాటు కార్యకర్తలతో టోల్గేట్ లోని గాంధీ విగ్రహం వద్ద భారీ నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ బొమ్మకు దండ వేసి మహిళల పట్ల కోడూరు ఎమ్మెల్యే చేస్తున్న వికృత శాష్టల పనితీరుపట్ల రైల్వే కోడూరు నియోజకవర్గం పరువు పోయిందని ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది ఎమ్మెల్యేలు కోడూరులో ఉన్నారు అని ప్రస్తుతం జనసేనకు కేటాయించిన ఈ సీటు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళ చిన్న ఉద్యోగ పట్ల పలు రకాల బలవంతపు దుశ్చర్యలకు పాల్పడ్డారని చివరకు తనకు న్యాయం చేయాలని పలు రకాల ప్రచార మాధ్యమాలలో సిగ్గు విడిచి చెప్పుకునిది అని అయినా దాదాపు రెండు రోజులు గడుస్తున్న రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇతని స్థితిగతులపై నోరు మెదపని పవన్ కళ్యాణ్ పట్ల ప్రజలు విరక్తి చెంది ఉన్నారని ఆయన అన్నారు. బాల్య దశలోనే ఎన్నో మహిళల కాలేజీలో ఎన్నో మహిళల అశ్లీల పట్ల శ్రీధర్ నిర్వహిస్తున్న వికృత భావాలను దేశం మొత్తం ఖండించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల ఆశయాల పట్ల ఎంతో ఉన్నత భావాలతో ఉన్నామని చెప్పిన చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లు ఆంధ్రప్రదేశ్లో మహిళలకు ఏమి సమాధానం చెప్తారని కొరముట్ల ప్రశ్నించారు. ఇప్పటికైనా ఉద్యోగిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన శ్రీధర్ ను సస్పెండ్ చేసి జైల్లో ఉంచాలని వారు వారు డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజరెడ్డి, వైసిపి యూత్ లీడర్ ఎలక చర్ల శివారెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి, దార్ల రామనాథం, చెవ్వు శ్రీనివాసరెడ్డి, కిషోర్ రెడ్డి, సర్పంచులు శైలజ, పర్వత విజయ్ కుమార్ రెడ్డి, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, నాయిని హరికృష్ణ రెడ్డి, దార్ల చంద్రశేఖర్, మైనారిటీ నాయకులు ముజీబ్, పేట షఫీ, కోడూరు మస్తాన్, సుబ్బరామరాజు, రైతు డిపో సుదర్శన్ రాజు, ఆర్వి రమణ, కొప్పల శంకరయ్య, కరిముల్లా, నంద బాల, బీసీ నాయకులు యనమాల మహేష్, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నతమైన విద్యతో ఉన్నత స్థాయికి ఎదగాలి

### -బాలమందిరంలో జెఈఓ డాక్టర్ శరత్

తిరుపతి,జనవరి 29ప్రభాతవార్తప్రతినిధి:

టిటిడి అందిస్తున్న నాణ్యమైన విద్య,, పౌష్టికాహారం సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని టిటిడి జెఈఓ డాక్టర్ ఎ.శరత్ విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. గురువారం ఉదయం తిరుపతిలోని టిటిడి ఎస్వీ బాలమందిరాన్ని ఆయన పరిశీలించారు. అనాథ పిల్లల జీవితాల్లో ఎస్వీ బాలమందిరం ఆశాకిరణంగా నిలుస్తోందన్నారు. పిల్లలతో నేరుగా మాట్లాడిన ఆయన విద్య, వైద్యం, ఆహార సదుపాయాలపై ఏవైనా లోపాలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఎలాంటి సమస్యలు లేవని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఎస్వీ బాలమందిరంలో విద్యనభ్యసించిన పలువురు విద్యార్థులు పదవతరగతిలో 600 మార్కులకు పైగా 580కు పైగా, ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకు 982 మార్కులు సాధించి ప్రతిభ చాటిన విషయాన్ని ఏఈవో అమ్ములు జేఈవోకు వివరించారు. అంతకుముందు వసతి గదులు, వంటగది, భోజనశాలలను ఆయన పరిశీలించారు. పిల్లలకు నిర్దిష్ట సమయాలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రోజు అందించే ఆహార మెనూ, సమయాలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని జెఈఓ డాక్టర్ శరత్ సూచించారు.పిల్లలకు నాణ్యమైన ఆహారం, సమయపాలనతో కూడిన విద్య అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదన్నారు. పరిసరాలను మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా నిరంతరంగా అందేలా మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునేందుకు ప్రత్యేక అధ్యయన మందిరం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో టిటిడి డీఈవో వెంకట సునీలు, ఎస్ఈలు వేంకటేశ్వర్లు,మనోహరం, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్, డీఈ సరస్వతి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు శిక్ష

తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త: తిరుపతి జిల్లా సూళ్లురుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గంజాయి అక్రమ రవాణా కేసులో నెల్లూరు అదనపు జిల్లా న్యాయస్థానం ఇద్దరు ముద్దాయిలకు ఆర్. మహదేవన్,పీ. వెంకటేష్‌లకు పదేళ్ళు కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి లక్షరూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.2018లో సూళ్లురుపేట టౌన్ పరిధిలోని మన్నారుపోలూరు క్రాస్ రోడ్ వద్ద లారీలో 100 ప్యాకెట్లలో ఉన్న మొత్తం 200 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, లారీలో ప్రయాణిస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. సూళ్లురుపేట పోలీస్ స్టేషన్ లో ేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టడం జరిగింది.తగిన సాక్ష్యాలు సేకరించి,నేరాన్ని కోర్టులో రుజువు చేయడంతో ఇద్దరు ముద్దాయిలకు శిక్ష విధించారు.ఈ కేసులో అప్పటి సూళ్లురుపేట సిఐ న్. కిషోర్ బాబు ముద్దాయిలను అరెస్ట్ చేసి, 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు పూర్తి చేశారు. ప్రస్తుత సిఐ ఎం. మురళీ కృష్ణ , సూళ్లురుపేట కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.కే. ఖాజా హుస్సేన్, కోర్ట్ లైజాన్ హెడ్ కానిస్టేబుల్ ఆర్. బ్రహ్మానందం సమన్వయంతో సాక్షులను సరైన సమయంలో కోర్టులో హాజరు పరచి, ముద్దాయిలకు కఠిన శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారని తిరుపతి జిల్లా పోలీసులు తెలిపారు.

### అమలాపురం ఓఎన్‌జీసీ అగ్నిప్రమాదం గురించి
## పార్లమెంటులో ప్రశ్నించిన ఎంపి గురుమూర్తి

వెంకటగిరి, జనవరి 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో అమలాపురంలో జరిగిన ఓఎన్‌జీసీ చమురు బావి పేలుడు ఘటనపై తిరుపతి ఎంపీ, పెట్రోలియం స్టాండింగ్ కమిటీ సభ్యులు మద్దిల గురుమూర్తి గురువారం పార్లమెంట్‌లో ప్రశ్నను లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని మోరి 5 క్షేత్రంలో ప్రైవేట్ కాంట్రాక్టర్ ద్వారా నిర్వహించిన పనుల సమయంలో గ్యాస్ లీక్‌తో పాటు చోటుచేసుకున్న అగ్నిప్రమా దం గురించి ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ ఘటనకు ముందు అక్కడ తప్పనిసరిగా అమలు చేయాల్సి న భద్రతా తనిఖీలు, పరికరాల సర్టిఫికేషన్, ఒత్తిడి పరీక్షలు, రియల్ టైమ్ మానిటరింగ్ వ్యవస్థలు ఉన్నాయా అని ఎంపీ అడిగారు. అలాగే ఈ ప్రమాదానికి ఓఎన్‌జీసీ అధికారులు లేదా ప్రైవేట్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమా, ఎవరైనా బాధ్యులపై చర్యలు తీసుకున్నారా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో స్పష్టంగా వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రశ్నకు సమాధానంగా పెట్రోలియం మరియు సహజ వాయువుల శాఖ సహాయ మంత్రి సురేష్ గోపీ మాట్లాడుతూ 2026 జనవరి 5న ఆంధ్రప్రదేశ్‌లోని మోరి-5 చమురు క్షేత్రంలో వర్క్‌ఓవర్ ఆపరేషన్ సమయంలో గ్యాస్ లీక్‌తో పాటు అగ్నిప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ క్షేత్రాన్ని 15 సంవత్సరాల ప్రొడక్షన్ ఎన్‌హాన్స్‌మెంట్ కాంట్రాక్ట్ కింద 2025 ఏప్రిల్ 3 నుంచి ఎం/ఎస్ డీప్ ఎక్స్‌ప్లోరేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తున్నదని వివరించారు. ఘటన జరిగిన వెంటనే ఓఎన్‌జీసీ తన సాంకేతిక నిపుణుల సహాయంతో ఐదు రోజులలోనే మంటలను అదుపులోకి తెచ్చి బావిని సురక్షితంగా మూసివేసిందని, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం లేదా ఎవరికీ గాయాలు ఏవీ జరగలేదని మంత్రి తెలిపారు. క్షేత్రాన్ని కాంట్రాక్టర్‌కు అప్పగించినప్పటి నుంచి డీజీఎంఎస్ వంటి చట్టబద్ధ సంస్థలు తరచూ భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, 2025 నవంబర్‌లో వర్క్‌ఓవర్ రిగ్‌పై తనిఖీ కూడా జరిగిందని పేర్కొంటూ, ప్రొడక్షన్ ఎన్‌హాన్స్‌మెంట్ కాంట్రాక్ట్‌లో భద్రత, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పూర్తి బాధ్యత కాంట్రాక్టర్‌పైనే ఉంటుందని, ఇలాంటి ఘటనల నుంచి వచ్చిన అనుభవాల ఆధారంగా అవసరమైన సవరణలు, భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# అనుమతికి రైల్వేశాఖ జాప్యం: ప్రయాణీకులకు శాపం





కొండలను తొలచి నిర్మించిన అందమైన రోడ్డు..అర్థాంతరంగా ఉన్న రోడ్డు పనులు

ఏర్పేడు,జనవరి 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి నియోజవర్గంలోని అన్ని మార్గాల్లో జాతీయ రహదారులు ఏర్పడ్డాయి. నాయుడుపేట-రేణిగుంట ఆరు లేన్ల రహదారి దీనికి మేర్లపాక వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేసి వసూళ్ళు చేసుకుంటున్నారు. మరో రహదారి ఏర్పేడు-వెంకటగిరి ఈ రహదారి ఇంకా పూర్తి కాలేదు. అయినా పల్లం వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేసి వసూళ్ళు చేసుకుంటున్నారు. రహదారి నిబంధనలు ఒక విధంగా ఉంటే ఇక్కడ టోల్ ప్లాజా కాంట్రాక్టర్లు వాటిని తుంగలో తొక్కి వసూళ్ళు చేసుకుంటున్నారు.కానీ పట్టించుకునే దిక్కులేదు.అడిగే నాధుడు లేదు.ఇక్కడ అ ందమైన రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.ఏర్పేడు మండల కేంద్రం నుంచి తిరుపతి ఐఐటి వరకు సుమారు 2కిలో మీటర్ల రోడ్డును నిర్మించాల్సి ఉంది.ఇందులో రైల్వే ఓవర్ బ్రిడ్జితో పాటు సుమారు వంద మీటర్ల అండర్ బ్రిడ్జిని నిర్మించాల్సి ఉంది. కానీ ఏ కారణాల చేతనో సుమారు రూ.100కోట్లు వెచ్చించిన రోడ్డు నిర్మాణాన్ని అర్థాంతరంగా ఆగినా పట్టించుకునే దిక్కులేదు. మరి అధికారుల నిర్లక్ష్యమో? కాంట్రాక్టర్ల అలసత్వమో కానీ పనులు ఆగాయి. సుమారు వెంకటగిరి నుంచి ఏర్పేడు వరకు గల 30 కిలో మీటర్లలో 28 కిలో మీటర్లు 25 నిముషాల్లో వస్తుండగా కేవలం తిరుపతి ఐఐటి నుంచి ఏర్పేడు దాటేందుకు సుమారు గంట పడుతుంది.

### ఏర్పేడు వద్ద ఆగిన బైపాస్ పనులు

మధ్యలో రైల్వే గేట్ వద్ద తీవ్ర జాప్యం జరుగుతంది.ఇక్కడ రైల్లే ట్రాక్‌ను దాటుటకు ఓవర్ బ్రిడ్జికి సంబంధించి గడ్డర్లు కూడా సిద్ధంగా ఉన్నాయి.

రైల్వే శాఖ జాప్యం: వాహన చోదకులకు శాపం:

ఈ అంశానికి సంబంధించి పలు మార్లు తిరుపతి పార్లమెంటు సభ్యులు పలు మార్లు ప్రశ్నించారు. అంతేకాక రైల్వేశాఖతో సంప్రదించారు.కానీ సమాధానం చెప్పే దిక్కులేదు.దాంతో పనులను పరిశీలించి కూడా నిస్సహాయ స్థితి.రైల్వేశాఖలో పట్టించుకునే దిక్కులేక వాహన చోదకులకు శాపంగా మారింది. నిధులున్నా నిర్లక్ష్యం శాపంగా మారింది.అయితే తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దెల గురుమూర్తి ఏర్పేడు మండలం మన్న సముద్రం గ్రామానికి చెందిన వారు కావటంతో ఈ పనులకుసంబందించి శ్రద్ద వహించి చొరవ చూపుతున్నారు. అయితే రైల్వే శాఖ ఏప్రిల్‌కు కానీ అనుమతి సాధ్యం కాదని స్పష్టం చేసినట్లు సమాచారం. అప్పటి వరకు వాహన చోదకులు ఏర్పేడు మండల కేంద్రంలోని గతుకుల రోడ్డుపై పయనించాల్సిందే. 2కిలో మీటర్లలో ఒక్క రైల్వేఓవర్ బ్రిడ్జి పనుల తప్ప మిగతా పనులు పూర్తి అయ్యాయి. ఈ పనులు పూర్తి అయితే తిరుపతి 6లేన్లకు లింక్ వస్తుంది.

## సప్పానికుంటలో తాగునీటి సమస్య పరిష్కారం



**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త** మండల ంలోని సప్పానికుంట గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ తాగునీటి సమస్యను అధికారులతో మాట్లా డి పరిష్కరించారు. కాగా గ్రామస్తులు రోడ్డు సమస్య గురించి తెలుపగా సిఎం చంద్రబాబునాయుడు, ప్రభు త్వవిప్ డా॥కంచర్ల శ్రీకాంత్‌తో చర్చించి పరిష్కరి స్తామని చెప్పారు.కార్యక్రమంలో స్థానిక నేతలు విభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టం యథాతథంగా కొనసాగించే వరకు పోరాటం



***చిత్తూరుహెల్త్, జనవరి 29 ప్రభాతవార్త:*** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, పథకంను యధావిధిగా కొనసాగించే వరకు సిపిఐ పోరాటం సాగిస్తుందని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. చిత్తూరు నగర సిపిఐ ముఖ్య నాయకుల సమావేశం గురువారం జిల్లా సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును బిజెపి మోడి ప్రభుత్వం మార్చడంతో పాటు చట్టంను నిర్వీర్యం చేసి గ్రామీణ పేదవారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్రంలో 2004 సంవత్సరంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలో వున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 63 మంది ఎంపీలు దేశవ్యాప్తంగా నిరుపేదల బతుకు తెరువు కోసం వారి బతుకులు బాగుపడుతాయని భావించి ఆనాడు ఉభయసభ్లో పోరాడి ఉపాధి చట్టంను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం పేరు మార్చి విబిజి రామ్‌జీ పేరును పెట్టడం చూస్తే ఉపాధి పథకానికి రామ్ రామ్ చెప్పడం తప్ప మరేం కాదన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ చిత్తూరు ఎంపిడిఓ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నటు ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు గోపినాథ్, కె.మణి, సత్యమూర్తి, కె.విజయగౌరి, వి.కోమల, బాలాజీరావు, రోజా, ఫైరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షల్లో సబ్ రిజిస్ట్రార్ పోస్టు సాధించిన కె.నాగార్జున



**చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:** ఇటీవల విడుదలైన గ్రూప్-2 పరీక్షా ఫలితాల్లో బంగారుపాళ్యం మండలం కుర్మాయిపల్లి గ్రామంకు చెందిన కె.నాగార్జున సబ్ రిజిస్ట్రార్ పోస్టును సాధించాడు. ప్రస్తుతం కె.నాగార్జున కడప జిల్లా ట్రైనీ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా ఇటీవల విధుల్లో చేరారు. ఈ క్రమంలో గ్రూప్-2 పరీక్షా ఫలితాలు వెలువడటంతో ఈ ఫలితాల్లో కె.నాగార్జున సబ్-రిజిస్ట్రార్‌గా ఎంపికయ్యారు. తమ కుమారుడు గ్రూప్-2 పరీక్షల్లో సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక కావడంపై తల్లిదండ్రులు కె.గోవిందయ్య, వసంతలు సంబరపడ్డారు. అలాగే తమ గ్రామానికి చెందిన వ్యక్తి గ్రూప్-2 పరీక్షల్లో సబ్ రిజిస్ట్రార్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, నాగార్జున స్నేహితులు ఆయనకు అభినందనలు తెలిపారు. కె.నాగార్జున కేంద్ర సర్వీసు సిఐఎస్ఎఫ్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ రాష్ట్రంలో నిర్వహించే వివిధ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి రెండు కీలకమైన ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

## బడ్జెట్‌లో ఉద్యోగుల పన్ను భారం తగ్గింపుకు చర్యలు

- రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్



చిత్తూరుహెల్త్, జనవరి 29 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఫిబ్రవరి 1వ తేదీ ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులపై వున్న పన్ను భారంను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదాయపు పన్ను చెల్లించే మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కలిగేలా ప్రస్తుత బడ్జెట్ వుండాలని కోరారు. అలాగే ఆదాయ పన్ను స్లాబులు, స్టాండర్డ్ డిడక్షన్‌లో మార్పులు తీసుకురావాలన్నారు. సెక్షన్ 80సి, 80డి కింద ఇచ్చే మినహాయింపు పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో 87ఏపై ఇస్తున్న రిబేటులో మార్పులు వుండాలని కోరారు. నిజాయితీగా పన్ను చెల్లించే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పలు రాయితీలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## జగన్‌కు కలిసిన జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా నాయకులు



**పెనుమూరు, జనవరి 29 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహ న్‌రెడ్డిని శుక్రవారం గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, జిడినెల్లూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జ్ కృపాలక్ష్మీ, జిల్లా వైకాపా కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి తదితరులు వున్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మీ, జిల్లా కార్యదర్శి ఎం.దయాసాగర్‌రెడ్డిలు పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను వివరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వైకాపా నాయకులు, కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలు, వేధింపులను వైఎస్ జగన్‌కు తెలిపారు. తన వ్యాపారాలను సైతం అడ్డుకుని తనపై అక్రమ కేసులు బనాయించారని పి.దేవరాజులురెడ్డి పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్ళారు. నేతలు, కార్యకర్తలకు పార్టీ నిత్యం అండగా నిలుస్తోందని జగన్ వారికి స్పష్టత ఇచ్చారు. వైఎస్ జగన్‌కు కలిసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జ్యోతినాథ్, కామసాని లోకేష్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, రూపేష్ తదితరులు వున్నారు.

## సక్రమంగా విధులు నిర్వహణ

**పెనుమూరు, జనవరి 29 ప్రభాతవార్త:** అధికారులు ప్రజలకు అందుబాటులో వుండి తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఎంపిడిఓ నీలకంఠేశ్వరరెడ్డి సూచించారు. ఎంపిడిఓ కార్యాలయంలో గురు వారం జిఓనెం.188పైన పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఓలు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంకు హాజరైన ఎంపిడిఓ పంచాయతీ ఆస్తుల నిర్వహణకు సంబంధించి ఎన్ని రకాల ఆస్తులు వుంటాయి! వాటికి సంబంధించి రికార్డులు ఎలా నిర్వహించాలి! అనే విషయాలను వివరించారు. అలాగే మండల, గ్రామ పంచాయతీ స్థాయిల్లో కమిటీలను ఎలా ఏర్పాటు చేసుకోవాలి! ఆ కమిటీల విధులు ఎంటీ! అనే వివరాలను ఎంపిడిఓ వివరించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థ తరపున రాణి, రోజా, శరత్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి ప్రదానం

రొంపిచెర్ల, జనవరి 29 ప్రభాతవార్త



రొంపిచెర్ల 1 అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు విద్యాసామాగ్రిని దాతలు నరసింహులు శెట్టి, ప్రకాష్ శెట్టి, మల్లికార్జున శెట్టి అందజేశారు. రొంపిచర్ల1 అంగన్వాడీ కేంద్రంలో చదువుకుంటున్న 30 మంది విద్యార్థులకు రొంపిచెర్ల గ్రామపంచాయతీ బజారు వీధికి చెందిన దాతలు తండ్రి ఆంజనేయులు శెట్టి జ్ఞాపకార్థం బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అలివేలు, పూర్వ విద్యార్థుల యూనియన్ సభ్యులు వెంకటరత్నం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం రెస్కో పాలకవర్గం గడువు పొడిగింపు

***కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త*** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో)పాలకవర్గం గడువు ను మరో ఆర్నెల్లపాటు పొడిగిసూ_ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 27తో పాలకవర్గం గడువు ముగియనున్న నేపథ్యంలో మరో ఆర్నెల్లపాటు పాలక

## ప్రముఖ సాహితీవేత్త చందు సుబ్బారావు మృతి

**పలమనేరు, జనవరి 29, ప్రభాతవార్త:** ప్రముఖ సాహితీ వేత్త విశాఖపట్నంకు చెందిన ఆచార్య చందు సుబ్బారావు (78) ఆకస్మికంగా మృతిచెందారు. 1948 మే 18న ఆంధ్రప్రదేశ్‌లోని చదలవాడలో ఈయన జన్మించారు. పలమనేరు ఎంబిటి రోడ్డులో రచయితలు, కవులు, సాహితీ వేత్తలు విమర్శకులు ఈయన చిత్రపటానికి నివాళులర్పించారు. పలమనేరు బాలాజీ, తులసినాథంనాయుడు, ఆర్ మాధవ్, శ్రీరామచంద్రమూర్తి, మల్లిచెట్ల దేవేంద్ర, సిద్దార్థ, గండికోట వారిజ, చంద్రశేఖరయ్య తదితరులు సంతాపం తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా, మార్క్సిస్టు రచయితగా భూ భౌతిక శాస్త్ర వేత్తగా అభ్యుదయ రచయితల సంఘంలో క్రియా శీలక సభ్యుడుగా ఈయన స్త్రీ వాద, రాజకీయ శాస్త్రీయ అంశాలపై అనేక పుస్తకాలు రచించారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ధ్యేయం

ఎఎంసీ చైర్మన్ జి ఎం రాజు



**రామకుప్పం, జనవరి 29 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గ పరిధిలోని రైతులు అందరికీ సరైన గిట్టుబాటు ధర అందించడమే కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ మరియు ప్రభుత్వ ధ్యేయమని కుప్పం ఏఎంసి చైర్మన్ జి యం రాజు పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రామకుప్పం మినీ మార్కెట్ యార్డ్ కొందరు దళారుల వల్ల వైకాపా ప్రభుత్వం అనుసరించిన ద్వంద వైఖరి వల్ల మార్కెట్ యార్డ్ ఆలనా పాలనా లేకుండా శిథిలావస్థకు చేరుకుని స్థానికంగా ఉన్న వ్యాపారాలతో పాటు రైతులు కూడా తీవ్రంగా నష్టాలకు గురయ్యారని ప్రస్తుత పాలకవర్గం రామకుప్పం మినీ మార్కెట్ యార్డ్ ను అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసి ఆధునికరించి రైతులకు మరియు వ్యాపారస్తులకు అనుసంధానంగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని రైతులు దళారులను నమ్మకుండా తాము పండించిన పంటలను మినీ మార్కెట్ తీసుకువచ్చి అక్కడ ఉన్న దుకాణాల ద్వారా వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. స్థానిక దుకాణా దారులు కూడా వ్యాపారస్తులకు సహకరించి వారికి గిట్టుబాటు ధర అందించేందుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.త్వరలోనే రామ కుప్పం మార్కెట్ యార్డ్ యందు మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వాటిని అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## తెదేపాలోకి ముప్పై కుటుంబాలు చేరిక



**శాంతిపురం, జనవరి 29 ప్రభాతవార్త** మండలంలోని కొలమడుగుకు చెందిన ముప్పై కుటుంబాలు గురు వారం ప్రభుత్వవిప్ డా॥కంచర్లశ్రీకాంత్, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిడిపిమండల అధ్య క్షుడు ఉదయ్‌కుమార్‌ల సమక్షంలో తెదేపాలో చేరారు. వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, కృష్ణాజలాలు రావడంతో తాముఆనందంగా తెదేపాలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

## సిఎం పర్యటన జయప్రదం చేయాలి



***శాంతిపురం, జనవరి 29 ప్రభాతవార్త*** సిఎం చంద్ర బాబునాయుడు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండలఅధ్యక్షుడు ఉదయ్‌కుమార్ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 31న తులసి నాయనపల్లి వద్ద జరిగే ముఖ్యమంత్రి బహిరంగసభకు పార్టీ శ్రేణులు,అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలసిన కెఇసి వైస్‌చైర్మన్ డా॥ సునీల్‌రాజ్




**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త** కేంద్రనైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి, విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్‌ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంపొం దించేందుకు చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. విద్యారంగంలో 25 వసంతాలు పూర్తి చేసుకోవడం పట్ల కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యాన్ని కేంద్రమంత్రి అభినందించారు. పిఎంకెవివై ఫేస్1,ఫేస్2 దశలు విజయవంతంగా అమలు చేయడం పట్ల ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశంలో నైపుణ్యాధారిత విద్యను మరింత బలోపేతం చేయడం, యువతను ప్రోత్సహించే దిశగా ఈ భేటీ కీలకంగా నిలిచిందని వైస్‌ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్ తెలిపారు.

## గోవింద నామ స్మరణతో ఆలయాన్ని శుద్ధి చేసిన నేతలు



**కుప్పం, జనవరి 29 ప్రభాతవార్త** స్థానిక లక్ష్మీపురం శ్రీ వరద రాజస్వామి ఆలయ ప్రాంగణాన్ని గురువారం ప్రభుత్వవిప్, కడపిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్‌డా॥బిఆర్ సురేష్ బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం తదితరులు పాలు, పసుపు,కుంకుమ, నీటితో శుద్ధి చేశారు. గోవిందా..గోవిందా అంటూ నినాదాలు చేశారు. టిటిడి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యినివైకాపా పాలనలో వినియోగించారని సిట్ పేర్కొన్న నేపథ్యంలో ఆలయాన్ని శుద్ధి చేసినట్లు వారు పేర్కొన్నారు.

## డికెపల్లి సర్కిల్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు



**కుప్పం,జనవరి 29 ప్రభాతవార్త** కుప్పం డిఎస్పీ పార్థసారథి, అర్బన్ సిఐ శంకరయ్య సూచనల మేరకు స్థానిక డికెపల్లి సర్కిల్ వద్ద మాజీ సర్పంచ్‌డికెపల్లి మణి, కౌన్సిలర్ వేలు సిసి కెమెరాలను తమ సొంత నిధులతో ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్సై బాబు, హెచ్‌సి చక్రపాణి, సుబ్రమణి, నేతలు సోమశేఖర్, ప్రకాష్, మురుగేష్ పాల్గొన్నారు.

## వైకాపాను వీడి తెదేపాలో చేరిక



**కుప్పం, జనవరి29 ప్రభాతవార్త** మండలంలోని చెక్కునత్తం పంచాయతీకి చెందిన పలువురు వైకాపా నేతలు ఆ పార్టీని వీడి తెదేపాలో చేరారు. వీరికి ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్‌డా॥ కంచర్ల శ్రీకాంత్ పార్టీ క ండువాలు కప్పి సాదర ంగా ఆహ్వా నించారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, బీరప్ప పాల్గొన్నారు.

## ఎంపి కేశినేని చిన్నికి ఆత్మీయస్వాగతం

తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త:



ఏడుకొండల వెంకన్న దర్శనార్థం గురువారం తిరుపతికి విచ్చేసిన విజయవాడ ఎంపి, రాష్ట్రక్రికెట్ సంఘం అధ్యక్షుడు కేశినాని చిన్నికి తిరుపతిలో ఆ పార్టీ నేతలు,కార్పొరేటర్లు ఆత్మీయస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ, పి.నరేంద్రనాథ్, టిఎన్‌టి యుసి నాయకుడు ఆముదాల తులసీరామ్, దూది శివకుమార్ రాయల్, తిరుత్తణి వేణుగోపాల్, పాతకం వెంకటేశ్, క్రికెట్ విజయకుమార్ స్వాగతం పలికారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

***సోమల జనవరి 29 ప్రభాతవార్త:*** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఇరిక పంటలు పశువైద్యాధికారిని మారసాని చందన ప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన గురువారం ఉదయం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా పాల ధరలు పెరుగుతుండడంతో రైతులు పాడి పరిశ్రమపై మక్కువ చూపుతున్నారని ఆయన అన్నారు. పశు వైద్యాధికారిని చందన ప్రియ మాట్లాడుతూ పాడి రైతులు కొన్ని మెళకువల పాటించి పాల దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. గ్రామంలో 250 పశువులకు నట్టల నివారణ మందులు వేసినట్లు ఆమె తెలిపారు. గొర్రెలు మేకలు ఉన్న రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించి వారికి మందులు పంపిణీ చేశారు. 50 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సోమశేఖర్, ఆలీ, నూర్ మహమ్మద్, బావ జాన్ తదితరులు పాల్గొన్నారు

## మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం

డిఎస్‌డివో ఉదయభాస్కర్

***చిత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:*** తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని జిల్లా క్రీడాబివృద్ధి అధికారి ఉదయభాస్కర్ పేర్కొన్నారు. గురువారం టిటిడిసి శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మైభారత్, చిత్తూరు ఆధ్వర్యంలో అంతర్‌జిల్లాల యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రాంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి కాకినాడ నుంచి విచ్చేసిన 37మంది యువ ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతూ నేటి యువత భాషను, సంస్కృతి, సాంప్రదాయం, సాహిత్యాన్ని అర్థం చేసుకోవాలన్నారు. అనాదిగా వస్తున్న పవిత్రమైన మనసంస్కృతి, సాంప్రదాయాలకు వారసులుగా వుండడమే కాకుండా భావితరాలకు అందించడంలో ప్రముఖపాత్ర పోషించాలన్నారు. అనంతరం యువతీయువకులకు కిట్స్ అందజేసి, యోగ, వివిధ సంస్కృతి సాంప్రదాయాల మీద అవగాహన తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యూత్ ఆఫీసరు ప్రదీప్‌కుమార్, అకౌంట్ ఆఫీసరు బాబురెడ్డి, విషయ నిపుణులు శ్రీనివాసులునాయుడు, సిబ్బంది రాజకుమారి, వాలం టీర్లుహరీష్‌బాబు, నిత్యానంతం, కృష్ణవేణి, చాముండేశ్వరి, ఇంద్రజ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం నిర్మాణపనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చిత్తూరురూరల్, జనవరి 29 ప్రభాతవార్త:** చిత్తూరుకు మంజూరైన కేంద్రీయవిద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరం నుంచి అడ్మిషన్లు ప్రారంభమ వు తున్న నేపధ్యంలో కేటాయించిన స్థలంలో జరుగు తున్న నిర్మాణపనులను చిత్తూరు నియోజకవర్గ ఎమ్మె ల్యే గురజాల జగన్‌మోహన్ స్థానిక నాయకులతో కల సి పరిశీలించారు. కేంద్రీయవిద్యాలయం ఏర్పాటుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు నాణ్య మైన విద్య అందుతుందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే బివిరెడ్డి కాలనీ నుంచి ద్విచక్రవాహనంలో హైరోడ్డు, గాంధీరోడ్డులో జరుగుతున్న రోడ్డుపనులను పరిశీలించారు. అలాగే కలవగుంట నుంచి వచ్చే శుద్ధనీటి నిల్వకోసం సంతపేటలో నిర్మిస్తున్న పంపు నిర్మాణపనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో లోకేష్, తెదేపా నాయకులు మోహన్‌రెడ్డి, ఈశ్వర్, మధు, సంతపేట డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ హెల్పర్లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్‌పై శిక్షణ



**యర్రావారిపాలెం, జనవరి 29 ప్రభాతవార్త:** అంగ న్వాడీ హెల్పర్‌లకు ఫుడ్ ఫోర్టిఫికేషన్‌పై శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు తహసీల్దార్ వాసుదేవ కుమా ర్ తెలిపారు. చంద్రగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని యర్రావారిపాలెం మండలంలో గల అంగన్వాడీ హెల్ప ర్లకు విజయ వాహిని చారిటబుల్ ట్రస్ట్ (టాటా ట్రస్ట్) ఆధ్వర్యంలో ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జె. రామకృష్ణ మాట్లాడుతూ బలవర్ధకమైన ఫుడ్ ఫోర్టిఫికేషన్ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. ఫోర్టఫైడ్ ఫుడ్స్ రైస్, ఆయిల్, సాల్ట్, మిల్క్, ఆహార పదార్థాలు ఎఫ్ లోగో ఉన్నవి వినియోగించాలని కోరారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులలో చైతన్యం తీసుకురావాలని హెల్పర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అలీ అహ్మద్, ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు టి. నాగమణి, జి.భారతి, అంగన్వాడీ హెల్పర్‌లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారించాలి : డి.హెచ్.ఓ



**బైరెడ్డిపల్లి, జనవరి 29 ప్రభాతవార్త** ఈరోజు అరుణ్ కుమార్. గారు ఆదేశాల మేరకు తీర్థం పిహెచ్‌సి పరిధిలో ఉన్న ఎం కొత్తూరు గ్రామంలో బాల్య వివా హాలు, చిన్నవయసులో గర్భము దాల్చిన యెడల వచ్చు ప్రమాదాల గురించి డి.హెచ్.ఓ కాంతమ్మ వివ రించారు. ఆమె మాట్లాడుతూ చిన్నవయసులో పెళ్ళి ళ్ళు చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదు గదల లేకపోవడం, గర్భవతి అయిన యెడల రక్తహీనత లేక ప్రసవ సమయంలో తల్లి బిడ్డ చనిపోయే అవకాశం ఉందన్నారు. ప్రతి "గర్భవతి జన్మనిస్తూ చనిపోకూడదు, ప్రతి బిడ్డ పుట్టబోతు చనిపోకూడదు" అను నినాదంతో ముందుకు రావాలన్నారు. హాస్పిటల్ లోనే కాన్పులు కావాలని,అందుకు 108, 102 వాహనాలు అందుబాటులో ఉంటాయని,కాన్పు తర్వాత చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలు వేయించాలి అని,అలాగే తల్లి బిడ్డ ఎడం కోసం గర్భనిరోధక పద్ధతులు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పూర్ణ, సుజాత, శివరాణి, ఆశ ధనకోటి గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు.

## గడ్డిమందుతాగి యువకుడి ఆత్మహత్య



**చౌడేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త** గడ్డిమందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వరరావు కథనం మేరకు...చౌడేపల్లి పరిధిలోని చిట్రెడ్డిపల్లికి చెందిన రెడ్డిశేఖర్ కుమారుడు సతీష్(25) పుంగనూరులో వుంటూ ప్రైవేటు పాలకంపెనీలో సాంకేతిక నిపుణుడుగా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో తన సొంత గ్రామం చిట్రెడ్డిపల్లిలో నూతన గృహాన్ని నిర్మిస్తున్నాడు. దీంతో అక్కడక్కడ రుణాలు చేయడం వల్ల రుణభారం అయ్యింది. దీనివల్ల సతీష్ పుంగనూరు మార్గంలోని తానాఇండ్లుకు సమీపంలో గల సచివాలయం వెనుకనున్న గుట్టలో గడ్డిమందును సేవించాడు. వెంటనే సెల్‌ఫోన్ నుంచి తాను వున్న స్థలాన్ని తెలిపి గడ్డిమందు తాగానని స్నేహితునికి ఫోన్ చేసాడు. అతని మిత్రుడు కుటుంబ సభ్యులతో కలసి అక్కడి వెళ్ళి అపస్మారక స్థితిలో వున్న సతీష్‌ను పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బెంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా మార్గ మధ్యలోనే సతీష్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడు తండ్రి రెడ్డిశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పుంగనూరు రూరల్ సిఐగా సాయిప్రసాద్



**చౌడేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త** పుంగనూరు రూరల్ (చౌడేపల్లి) సిఐగా సాయిప్ర సాద్ నియమితులయ్యారు. ఈమేరకు గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడున్న రాంభూపాల్ అనంతపురం విఆర్‌కు బదిలీ అయ్యారు. తాడిపత్రి నుంచి సాయిప్రసాద్ ఇక్కడికి నియమి తులయ్యారు. చట్టాన్ని నిక్కచ్చిగా అమలు పరచి, సామాన్యులకు న్యాయం చేస్తా మని ఈ సందర్భంగా నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన సాయిప్రసాద్ అన్నారు. ఫ్రెండ్లీ పోలీ సింగ్‌తో అందరితో సఖ్యతగా మెలగి, అసాంఘిక కార్యక్రమాలను రూపు మాపుతానన్నారు.

## వేణుగోపాలస్వామికి భీష్మ ఏకాదశి పూజలు

**చౌడేపల్లి, జనవరి 29 ప్రభాతవార్త** స్థానిక రుక్మిణీ, సత్యభామా సమేత శ్రీ వేణుగోపా లస్వామికి గురు



వారం భీష్మ ఏకాదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టా చార్యుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు విశేషాభి షేకాలు, పంచామృతాభిషేకం అనంతరం అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## దొంగకు దేహశుద్ధి : చెట్టుకు కట్టేసిన గ్రామస్తులు

**పలమనేరు, జనవరి 29, ప్రభాతవార్త:**పలమనేరు రూరల్ మండలం కొలమాస నపల్లె పంచాయితీలో రెండు గ్రామాల్లోని గుడుల్లో చోరీకి పాల్పడ్డ దొంగకు గ్రామస్తులు దేహశుద్ధి చేశారు.



చెట్టుకు కట్టేసి పోలీసులకు అప్పగించారు. ఈ నెల 28న రాత్రి గుర్తు తెలియని యువకుడు ఎగువ కల్లాడు గ్రామంలో ఆరిమాను గంగమ్మ గుడిలో తలుపులు పగులగొట్టి అమ్మవారి మెడలో హారం, చెవి కమ్మలతో పాటు వెండి గొలుసులు హుండీ కూడా చోరీ చేశారు. అలాగే 29న తెల్లవారు జామున గజ్జెలవారిపల్లె నల్లగంగమ్మగుడిలో తలుపులు పగులగొట్టి చోరీకి పాల్పడుతుండగా గ్రామస్తులు గుర్తించి చాక చక్యంగా పట్టుకున్నారు. దేహశుద్ధి చేసి చెట్టుకు కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ లోకేష్ సిబ్బందితో వెళ్ళి దొంగను అదుపులోకి తీసుకొని చోరీ సొత్తులు స్వాధీనం చేసుకున్నారు. రెండు గుడుల్లోనూ చోరీకి పాల్పడింది ఒక్కరేనా లేక దొంగలు వేరువేరుగా వున్నారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైల్వే కోడూరు డివిజన్

## సీఎం సహాయనిది చెక్కు పంపిణీ



పుల్లంపేట, జనవరి 29 ప్రభాతవార్త:

మండల పరిధిలోని అప్పారాజుపేట పంచాయతీలోని రామక్కపల్లి గ్రామంలో గురువారం అన్నమయ్య జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సాయి లోకేష్ సహకారంతో పార్లమెంటు సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి సిఫార్సు లెటర్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు ఇటీవల అనారోగ్యానికి గురైన రామక్క పల్లి గ్రామానికి చెందిన ములక్కాయల వెంకట నరసమ్మ కు ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందింది దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆమెకు సుమారు 2,70, 400 రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల బిజెపి అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి ఈశ్వరయ్య నాయుడు పెంచల్ రెడ్డి రెడ్డయ్య ఆ చారి కంబాల శ్రీనివాసులు దాసరి నాగరాజు జయసింహ చంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మామిడి పూతతో కోడూరు రైతులు బాగుపడేనా?

రైల్వేకోడూరు జనవరి 29(ప్రభాతవార్త )



రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత పది రోజులుగా మామిడి పూత విస్తారంగా రావడంతో మామిడి రైతులు ఒకింత సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మూడు సంవత్సరాలుగా పూత విపరీతంగా రావడం ప్రకృతి వైపరీత్యం కారణంగా ఆశించిన రీతిలో కాపు రాకపోవడంతో రైతులు కుదేలై అయిపోయారు. ముఖ్యంగా ఈ దఫ 10 రోజులుగా మామిడి పూత విస్తారంగా రావడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నాము అన్న సందర్భంలో మూడు రోజుల క్రితం కాసిన కాపుకు కొంత పురుగు మందులు చల్లడం జరిగిందని అయితే ఈమధ్య కురిసిన చిరుజల్లులకు మందుతో మామిడి రైతులకు ఇక్కట్లు వస్తాయని అపనమ్మకం కూడా రైతుల్లో ఆందోళకరంగా ఉంది. రైల్వే కోడూరు నియోజకవర్గంలో విస్తారంగా మామిడి తోటలు ఉన్న విషయం విధితమే. అయితే ప్రతి ఏటా మామిడి తోటలో పూత విపరీతంగా రావడంతో రైతులు ఎరువుల దుకాణంలో మందులను అప్పులను తెచ్చి విస్తారంగా కొట్టడం అటుపిమ్మట పోత ప్రకృతి వైపరీత్యానికి, వర్షాలకు పూత రాలిపోవడం తదితర సమస్యలతో మామిడి రైతుల్లో ఆందోళన తప్ప ఆదాయం లేదని బహిరంగంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రైతులు వడ్డీ వ్యాపారస్తుల ద్వారా భారీగా అప్పు తెచ్చుకోవడం చివరికి మామిడి పూత ఆశించిన రీతిలో రాకపోవడంతో మామిడి రైతులు తెచ్చుకున్న అప్పులను కట్టుకోలేక కొంతమంది రైతులు అప్పుల బారిన పడి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు కూడా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నాయి. మామిడి పంట ఇటీవల కాసిన పూతతో రైతులు ఆనందంగా ఉన్న సందర్భంలో నాలుగు రోజుల క్రితం చిరుజల్లులతో కొంత నిరాశ చెందిన విషయం తెలిసిందే. ఏది ఏమైనాప్పటికీ వందలాది హెక్టార్లకు మామిడి పంటను సాగు చేస్తున్న రైతులు ప్రకృతి కన్నెర్ర చేయకుండా శాంతియుతంగా కాపును కాస్తే మామిడి రైతులు చేసుకున్న అప్పు తీరుతుందని ఊహల్లో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ కాపు ఇలాగే కొనసాగితే రైల్వేకోడూరు ప్రాంతంలో మామిడి రైతులు స్వర్ణ యుగాన్ని చూస్తారని కొంతమంది రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

## చెవిరెడ్డిపై అక్కసుతోనే అక్రమ నిర్బంధం

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భానుకుమార్ రెడ్డి



**రామచంద్రాపురం, జనవరి 29 ప్రభాతవార్త:** మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై రాజకీయ అక్కసుతోనే అక్రమ నిర్బంధం చేశారని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వల్లేటి భానుకుమార్ రెడ్డి అన్నారు. గురువారం చెవిరెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో రామాపురంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. విరూపాక్షమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెవిరెడ్డి రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఆయన కుటుంబంపై కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. మచ్చలేని మహారాజుగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి మండల అధ్యక్షుడు ఎద్దల చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, వెంకటేష్, పుష్పకాంత్ రెడ్డి, సాయి, నరేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు శిక్షణ తరగతులు




**తిరుపతి రవాణ, జనవరి 29 ప్రభాత వార్త** జిల్లా ప్రజా రవాణా అధికారి వారి సమావేశ మందిరంలో రోడ్డు భద్రత మా సోత్సవములు సందర్భంగా చిన్న చిన్న ప్రమాదములు చేసిన డ్రైవర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడమైనది. ఈ శిక్షణా తరగతులకు తిరుపతి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు హాజరైనారు. డ్రైవర్లకు శిక్షణలో భాగంగా మంచి అలవాట్ల గురించి, డిఫెన్సివ్ డ్రైవింగ్ గురించి, పొగ మంచు ఉన్నప్పుడు తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి, గుండెనొప్పి వచ్చిన వారికి సీపీర్ చేయు పద్ధతి గురించి, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి ప్రమాదంలో గాయపడ్డ వారికి చికిత్స అందించవలెనని తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులకు డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ టి.బాలాజీ,జిల్లా నందలి అన్ని డిపోల నుంచి విచ్చేసిన డ్రైవర్లు సుమారు 50 మంది ,రీజనల్ సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ సివి గోపాల్, అన్ని డిపోల సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## కుమారస్వామి చైర్మెన్‌గా బుజ్జి



**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త**శ్రీకాళహస్తిలోని తెలుగుతమ్ముళ్ళను సంతృప్తి పరచటానికి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రయత్నాలు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో చిన్న ఆలయాలకు సంబంధించి పాలకమండళ్ళను నియమించారు.ఈ నేపథ్యంలో సుబ్రమణ్యం స్వామి (కుమారస్వామి ఆలయానికి) ఆలయానికి పార్టీకి ఆది నుంచి మద్దతుగా ఉంటూ ఎన్నో వడుదుడుకులు, వత్తిళ్ళు వచ్చినా వెరవక పార్టీనే నమ్ముకున్న యువత నాయకుడు నెమళ్ళూరు బుజ్జి(సుబ్రమణ్యం)కు శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయానికి చైర్మెన్‌గా నియమించారు.ఆయనతో పాటు పలువురిని సభ్యులుగా నియమించారు. పూర్తి మండలిలో సభ్యులుగా రాము,ఢిల్లిబాబు, రాకేష్, వి.సిద్దులయ్య, మునీంద్ర, రజనీకాంత్, పాండు, సతీష్, జి.రమేష్‌బాబు,టి.భారత్, డి.కుమారి, ఏ.సుమతి, సొట్ట సుకుమార్, తానికొండల భరత్ కుమార్,లీలా ధర్‌లను నియమించారు.

## జారి పడితే భక్తుల ప్రణాలకు భద్రత ఎవరు? కమిషనర్



**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తుల సౌకర్యార్థం,ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిం చుటకు రాజగోపురం ఉత్తరాన గత ఏడాది చక్కటి సిమెంటు రోడ్డును నిర్మించారు.అయితే ఇది మూత్ర శాలగా మారింది. ఆటోల కార్లు పార్కింగ్‌కు నిలయంగా మారిందని అంతేకాక ఇక్కడ పుష్పగిరి మఠంకు సంబంధించిన భవనం నుంచి పైన వేలాడుతున్న శ్లాబులు భక్తుల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించిందని కమిషనర్ భవాని ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఇక్కడ తూర్పు,పడమరలుగా రోడ్డుకడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసారు. ఈ దారిని నిషేధించినట్లు తెలిపారు.అయితే పుష్పగిరి మఠానికి సంబంధించిన ఓ శ్లాబ్ దిమ్మె వేలాడుతుండటంతో కమిషనర్ భవాని ప్రసాద్ మఠంలో ఉన్న ఓ ఉ ద్యోగిని పిలిచి తీయించాలని సూచించగా దానిని తీయాలంటే కనీసం రూ.2లక్షలు అవుతుందని సమాధానం చెప్పాడు. దాంతో కమిషనర్ భవాని ప్రసాద్ మఠంలో నువ్వెం చేస్తున్నావని ప్రశ్నిస్తే నేను రూం బాయ్ అంటూ సమాధానం చెప్పాడు. మీ నిర్వాహకులను లైన్‌లో పెట్టు అంటే రావటం లేదని సమాధానం చెప్పాడు. మేనేజర్‌ను పిలువు అంటే ఆయన లేదని సమాధానం చెప్పాడు. దాంతో కమిషనర్ మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్ళాలని లేదంటే చట్టపరిధిలో తాము చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. ఇక్కడ కొందరు వ్యాపారులు రాత్రి వేళల్లో ఇక్కడ ఆకతాయిల ఆగడాలకు అంతులేకుండా ఉందని పిర్యాదు చేసారు. సిమెంటు రోడ్డుపై కొందరు యువకులు మత్తు పదార్థాలను సేవిస్తూ హంగామా సృష్టిస్తున్నారని కమిషనర్ దృష్టికి తెచ్చారు.

## శివయ్య సేవలో తమిళనాడు పీఠాధిపతి



**శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త** శ్రీజ్ఞాన ప్రసూనాం బసమేత శ్రీకాళహస్తీశ్వరుని గురువారం తమిళనాడులోని తిరుజ్ఞాన సంబంధర్ ఆధీనం శ్రీమత్ శివశంకర తేసిగ స్వామిగళ్ స్వామీజి, గణేశ తేసిగా స్వామిగళ్ చిదంబ రేశ్వరుడు పీఠాధిపతులు దర్శించుకున్నారు.వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారిని మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి స్వాములను దుశ్శాలువలతో సత్కరించారు ఆయనతో పాటు అంబలి స్వామి, స్వామి వారి శిష్యులు తిరుమం,అరుత్తురునాథర్,తిరుమంగళం,విజుపురం, జీవ తదితరులు పాల్గొన్నారు.

## పార్కుల ప్రహరీపై కంచె ఏర్పాటు చేయండి. -కమిషనర్ మౌర్య



**తిరుపతి,జనవరి 29ప్రభాతవార్త** నగరంలోని పార్కులకు ప్రహరీ గోడలపై ఎగబడిఇతరులు లోనికి రాకుండా పెన్సింగ్ (ఇనుప కంచె) ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో భాగంగా గురువారం ఉదయం 18 వ వార్డులోని రాయల్ నగర్ లోని తుడా పార్కు, ఆర్.సి.రోడ్డు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి పరిశీలించారు. తుడా పార్కు ప్రహరీ గోడలను ఎక్కి ఇతరులు లోనికి వస్తున్నారని పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కు ప్రహరీ గోడలపై ఇనుప కంచె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే ట్రాక్ కాలువ వెంబడి ఉన్న వ్యర్థాలను వెంటనే తొలగించి శుభ్రంగా ఉంచాలన్నారు. డ్రైనేజి కాలువలను శుభ్రం చేసి, చెత్త ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఆర్.సి.రోడ్డు అండర్ బ్రిడ్జి వద్ద కుంచించుకు పోయిన మ్యాన్ హోల్ ఇనుప గేట్ సరిచేయాలని తెలిపారు. తెలుగుగంగ పైప్ లైన్ మారమ్మత్తులు చేసి నీటి వృధాను అరికట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేని వేగవంతం చేయాలని స్వర్ణ వార్డు కార్యదర్సులను ఆదేశించారు. కమిషనర్ వెంట తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, డి.ఈ.నరేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మాజీ కౌన్సిలర్ దంపూరి రాజ్యలక్ష్మి ్మ, కార్యదర్సులు, తదితరులు ఉన్నారు.

## పద్మావతివర్సిటీలో ఆంగ్ల విభాగంలో సదస్సు

**యూనివర్సిటీ(తిరుపతి),జనవరి 29ప్రభాతవార్త:** పద్మావతి మహిళ వర్సిటీలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో"గొట్టిపాటి సింధు, విమల, సుబ్బారావు ఎండోమెంట్ లెక్చర్" కార్యక్రమం జరిగింది. సావేరి సెమినార్ హాల్లో ఈ కార్యక్రమం జూమ్ వేదిక ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఉషా రాజారామ్"భారతీయ సినిమాలో మహిళల ప్రతిబింబాల మార్పు: ఐటెమ్ సాంగ్ నుంచి రియల్ వాయిస్ వరకు" అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. వివిధ విభాగాలు, ఇతర సంస్థల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.స్కూల్ ఆఫ్ సోషియల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ సి.వాణి ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్లు వై.ఎస్. శారద, టి. భారతి, పి. హరి పద్మ రాణి, ఎం. నీరజ, వి. నిర్మల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోటరు సైకిళ్ళ దొంగ అరెస్టు

– రూ.8 లక్షల విలువైన నాలుగు బైక్‌లు స్వాధీనం



**చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త:** చిత్తూరు టుటౌన్ పరిధిలో అక్టోబర్ నెల నుండి ఇప్పటి వరకు పలు చోట్ల దొంగతనానికి గురైన సుమారు 8 లక్షల రూపాయలు విలువైన నాలుగు మోటర్ బైక్‌లను గురువారం టుటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఒక నిందితుడిని అరెస్టు చేశారు. మరొక నిందితుడు పరారీలో వున్నాడు. టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య గురువారం టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోటర్ బైక్ దొంగను అరెస్టు చేసి వివరాలను వెల్లడించారు. చిత్తూరు నగర పరిధితో పాటు బంగారు పాళ్యం పోలీస్ స్టేషన్ పరిసరాల్లో అక్టోబర్ నెల నుండి ఇప్పటి వరకు పలు మోటర్ బైక్‌లు దొంగతనానికి గురయ్యాయన్నారు. బైక్ యాజమానులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తనతో పాటు టుటౌన్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌బాబు రెండు బృందాలుగా ఏర్పడి నిందితులను పట్టుకున్నామన్నారు. ఈ మేరకు ఒక ఇన్ఫార్మర్ ద్వారా బైక్ దొంగలు టుటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్తూరు-యాదమరి రోడ్డులో యాదమరి జంక్షన్ వద్ద వున్నట్లు గురువారం సమాచారం అందిందన్నారు. ఈ మేరకు తనతో పాటు ఎస్‌ఐ రమేష్‌బాబులు సిబ్బందితో అక్కడికి వెళ్ళి చూస్తే తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా గుడియాత్తం తాలుకా చెంగుంద్రంకు చెందిన లింగయ్య రాజ్‌కుమార్(25) పట్టుబడ్డారన్నారు. ఈ కేసులో లింగయ్య రాజ్‌కుమార్ రెండవ నిందితుడిగా వున్నాడని, మొదటి నిందితుడైన పూవరసన్ అక్కడి నుండి పరారీ అయ్యాడన్నారు. పరారీ అయిన పూవరసన్ గంజాయి, ఎక్సైజ్, హత్యాయత్నంతో పాటు పలు దొంగతనం కేసుల్లో నిందితుడుగా వున్నారని, ఇతనిపై సస్పెక్టడ్ షీట్ వుందని టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య తెలిపారు. అలాగే ఈ కేసులో నిందితుల నుండి దొంగతనానికి గురైన మోటర్ బైక్‌లను కొనుగోలు చేసిన తమిళనాడు ఒడగూత్తురుకు చెందిన ధరణి, విగ్నేష్‌లను అరెస్టు చేసి విచారించాల్సి వుందన్నారు. ఈ సమావేశంలో టుటౌన్ ఎస్‌ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ సి.బాబు, కానిస్టేబుళ్ళు తవరాజ్, భరత్, ఎస్.రఫీఉల్లా, రీనువాసులు పాల్గొన్నారు.

## నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి విద్య, జనవరి 29 ప్రభాతవార్త** తిరుపతి జి.ఎస్.మాడ వీధి నందు గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కాట్ లేవేల్ 2 లో అద్భుత ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాలల ఏ.జి.ఎమ్. సురేష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు "07 మందికి 1,000 నగదు బహుమతి 27 మందికి గోల్డ్ మెడల్, సర్టిఫికేట్, 14 మందికి "మెరిట్ సర్టిఫికేట్ లభించాయని తెలిపారు. రివార్డులు వచ్చిన విద్యార్థులను. అభినం దించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ ,డీన్ నరేంద్ర బాబు,సి అండ్ ఎమ్ ఇంచార్జ్ దీపా, కోఆర్డినేటర్ బాలాజీ, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తిని సేవాభావంతో నిర్వర్తించాలి.చదలవాడ క్రిష్ణమూర్తి.

క్రిష్ణతేజలో ప్రారంభమైన ఫార్మ థెరా2కే25 జాతీయ సదస్సు.



**తిరుపతి విద్య,జనవరి 29 ప్రభాత వార్త** వైద్య వృత్తి దైవంతో సమానమని.విద్యార్థులు సేవాభావంతో నిర్వర్తించాలని చదలవాడ విద్యాసంస్థల చైర్మన్, టీటీడీ మాజీ బోర్డు సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చదలవాడ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు.రేణిగుంట రోడ్డులోని క్రిష్ణతేజ ఫార్మశీ కళాశాలల్లో మూడు రోజుల పాటు ఫార్మ థెరా2కే26 పేరుతో రీసెంట్ ట్రెన్డ్స్ ఇన్ ఫార్మా అండ్ క్లీనికల్ ఇన్నోవేషన్స్ అనే అంశంపై జరిగే జాతీయ సదస్సు గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వాని అలవరచుకుని ఉన్నత శిఖరాలను అదురోహించి చదువుకున్న విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు,దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ సదస్సులో పార్మాసూటికల్, క్లీనికల్ రంగాలలోని తాజా పరిశోధనలు, నూతన సాంకేతికత, వినూత్న ఆవిష్కరణలపై నిపుణులు ఉపన్యాసాలు,సాంకేతిక సెషన్లు,రీసెర్చ్ పత్రాల సమర్పణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణతేజ చారిటీ ట్రస్టీలు కవిత, సాహితీ,రిటైర్డ్ ఎస్ఈ రంగనాథం,క్రిష్ణతేజ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయశంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ భాస్కర్ పటేల్, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి, అధ్యాపకులు,పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధనేతర సిబ్బంది వర్సిటీకి వెన్నుముక




**తిరుపతి విద్య,జనవరి 29 ప్రభాత వార్త**యూనివర్సిటీకి బోధనేతర సిబ్బంది వెన్నుముకతో సమానమని, విద్యార్థులకు సంస్థకు సేవ చేయడం దైవంతో సమానమని వీసీ టాటా నర్సింగరావు పేర్కొన్నారు. రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రుసా సహకారంతో వర్సిటీలో బోధనేతర సిబ్బందికి వృత్తి నైపుణ్యంపై నెల రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమం గురువారం సెనెట్ హాల్లో ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బోధనేతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఒక సాధారణ పరిపాలనా వ్యాయామం కాదని, పారదర్శకత, జవాబుదారీతనం, సేవాతత్పరత బలోపేతం చేయడానికి ఉద్దేశించిందన్నారు. ఈ రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఎస్వీ యూ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు, శ్రీధర్, సుబ్రమణ్యం, ఉద్యోగులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్.



**తిరుపతి విద్య,జనవరి 29 ప్రభాత వార్త** రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ బాలురు అండ్ బాలికలు కార్యక్రమం తిరుపతిలోని ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ లో హోరాహోరీగా జరిగింది.ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుంచి పాల్గొన్న విద్యార్థినీవిద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వివిధ క్రీడా విభాగాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎస్.వి. ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఆర్ జె డి నిర్మల్ కుమార్ ప్రియ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆతిథ్యం ఇచ్చిన ఎస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతి ప్రిన్సిపాల్ ద్వారకనాథ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజీవ్, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కమిటీల సభ్యుల సమన్వయంతో ఈ రాష్ట్రస్థాయి క్రీడా వేడుకను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన బాలురు, బాలికల జాబితాను కూడా ప్రకటించారు.

## ఎస్వీయూలో తరగతి గది విద్యను నాశనం చేయొద్దు. ఎస్ఎఫ్ఐ



**తిరుపతి విద్య,జనవరి 29 ప్రభాత వార్త** ఎస్ వి యు లో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సెమిస్టర్‌లో తప్పనిసరిగా స్వయం ఆన్లైన్ కోర్సు చేయాలనే నిబంధనను వెంటనే వెనక్కి తీసుకుని, యూనివర్సిటీ కరికులంను సవరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు గురువారం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టాటా నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు.ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, గత అకాడమిక్ సంవత్సరంలో అప్పారావు వైస్ ఛాన్సలర్‌గా ఉన్న సమయంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వందల మంది విద్యార్థులు పరిపాలన భవనం ముట్టడించడంతో స్వయం ఆన్లైన్ కోర్సులను కచ్చితంగా చేయాలనే నిబంధనను వెనక్కి తీసుకుంటామని,వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తిగా కరికులం మార్చుతామని అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు.స్వయం కోర్సు చేస్తేనే పీజీ సర్టిఫికెట్ ఇస్తామంటూ లింక్ పెట్టడం అత్యంత దారుణమని, ఇది తరగతి గది విద్యకు చమరగీతం పాడినట్టేనని విమర్శించారు.స్పందించిన వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, ఇతర సెంట్రల్ యూనివర్సిటీలు,రాష్ట్ర యూనివర్సిటీలతో చర్చించి సాధ్యాసాధ్యాలు పరిశీలించి స్వయం ఆన్లైన్ కోర్సును వెనక్కి తీసుకునే దిశగా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే చెల్లించిన ఫీజులను తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్, పవిత్ర, వినోద్, అనిత, నరసన్న, షేక్షావలి, మధు, స్రవంతి, తిప్పేస్వామి, మనీ, మోలా పాల్గొన్నారు.

## చిట్ ఫండ్స్ ఉద్యోగి ఆత్మహత్య



**రేణిగుంట జనవరి 29 ప్రభాతవార్త.** .రేణిగుంట మండలం మామండూరు పంచాయతీ కుక్కల దొడ్డి అటవీ ప్రాంతంలో శ్రీరామ్ చిట్ ఫండ్స్ ఉద్యోగి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోలీసుల ద్వారా గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. రేణిగుంట అర్బన్ పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా... తిరుపతి జిల్లా ఎంఆర్ పల్లి మహిళా యూనివర్సిటీ సమీపంలోని గాంధీ పురం కాలనీలో నివాసముతున్న మీర్ హుస్సేన్ (36) శ్రీరామ్ చిట్ ఫండ్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారం ఇంటి నుండి కార్యాలయానికి వెళ్తున్నానని చెప్పిన మీర్ హుస్సేన్ ఆఫీసుకు వెళ్లలేదు. కంపెనీ ప్రతినిధులు విధులకు రాలేదని సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉంది. దీంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతికారు. బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని అడవుల్లో అతని మృతదేహం చెట్టుకు వేలాడుతూ కనిపించింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని గురువారం మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పంచనామ నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికలకు చదివే భవిష్యత్తులో రక్షణ... జయలక్ష్మి




**రేణిగుంట జనవరి 29 ప్రభాతవార్త.**బాలికలు బాగా చదువుకొని విద్య అనే రక్షణ కవచాన్ని ఏర్పరుచుకోవాలని ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ జయలక్షి ్మ అన్నారు. రేణిగుంట మం డలం మాముండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు. ఆ చదివే వారిని ఆదుకుంటుం దన్నారు.బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరం నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, ఎస్బిసి లీడర్లు, ప్రగతి సంస్థ సురేష్ పాల్గొన్నారు.

## చెవిరెడ్డికి బెయిల్ వైసిపి శ్రేణుల్లో ఉత్సాహం



**చంద్రగిరి, జనవరి 29 ప్రభాతవార్త:** మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మంజూరు కావడంతో వైసిపి శ్రేణుల్లో పెల్లుబికిన ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. అక్రమ మద్యం కేసులో అరెస్ట్ అయిన చెవిరెడ్డి 226 రోజులు నిర్బంధంలో వున్నారు. ఈ నేపధ్యంలో గురువారం హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తమ అభిమాన నాయకుడికి బెయిల్ లభించడం పట్ల చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు భాణా సంఛాపేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి కొత్తపేట వద్ద గల శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం ఎదుట కొబ్బరికాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు.

## ప్రమీలమ్మ మృతదేహానికి డాలర్స్ నివాళి

**రామచంద్రాపురం, జనవరి 29 ప్రభాతవార్త:**టిడిపి సీనియర్ నాయకుడు కోరా గిరినాయుడు తల్లి ప్రమీలమ్మ మృతదేహానికి గురువారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం ప్రమీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతుడు ఆ కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కోరా హరిప్రసాద్, లెక్కల సురేంద్ర నాయుడు, లెక్కల మహేష్ నాయుడు, ఏటుకూరి బాలవీరయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ కింద నూతన ఐసిఆర్పీలకు శిక్షణ

-వేమూరు గ్రామంలో రైతుల పొలంలోనే లైవ్ డెమోతో ఒక్కరోజు వర్క్‌షాపు



**తిరుపతిరూరల్, జనవరి 29 ప్రభాతవార్త:** జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం కింద తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణ, మెరుగైన శిక్షణ లక్ష్యంగా నూతన ఐసిఆర్పీలకు ఒక్కరోజు వర్క్‌షాపును వేమూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ ధామ అయ్యప్పనాయుడు పొలంలో నిర్వహించగా ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రత్యక్షంగా రైతులకు చూపిస్తూ శిక్షణ అందించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రకృతి వ్యవసాయ విధానమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలు, పిఎండిఎస్, ఏగ్రేడ్ మోడల్ వరి సాగు, నూతన విధానంలో చెరుకు సాగు అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. అలాగే భూమిలో సూక్ష్మజీవుల అభివృద్ధి కోసం ఉపయోగించే జీవ ఉత్ప్రేరకాలను లైవ్ డెమో రూపంలో చూపించారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం పట్టాభిరెడ్డి, ఎప్‌పిఎంయు నుంచి వైఇఎల్ ప్రవీణ్ రాథోడ్, ఎంటి బాబాసాహెబ్, ఎంటి వెంకటాచలం, ఎన్ఎఫ్ఏ నీలమ్మతో పాటు ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్క్‌షాపును విజయవంతం చేశారు.

## రైల్వే డిఆర్ఎంకు విజయ్ బాబు కృతజ్ఞతలు




**పుత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త :** తన అభ్యర్థన మేరకు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో టాయిలెట్లను వినియోగంలోకి తీసుకువచ్చిన రైల్వే శాఖ చెన్నై డిఆర్ఎం శైలేంద్రసింగ్‌కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో మరుగుదొడ్లు వున్నప్పటికీ కొన్ని సంవత్సరాలుగా వాటిని ప్రజలు వినియోగించ లేని విధంగా స్థానిక రైల్వే శాఖ సిబ్బంది తాళాలు వేసి వుంచారని తెలిపారు. దీని వల్ల ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ఈ నెల 27న నగరి నియోజకవర్గ రైల్వే సమస్యలపై తాను డిఆర్ఎంను కలిసి వినతిపత్రం ఇచ్చినపుడు ఈ టాయిలెట్ల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు ఆయన ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక సిబ్బంది టాయిలెట్లను ప్రజలు వినియోగించేందుకు అనుకూలంగా సిద్ధం చేశారని తెలిపారు.

## సదాశివపురంలో 50 పశువులకు నట్టల నివారణ మందులు

**కేవీబీ పురం, జనవరి 29 ప్రభాతవార్త:** మండలంలోని సదాశివపురం గ్రామంలో గురువారం పశువైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆ గ్రామ పంచాయతీ నుంచి సుమారు 50 పశువులు, 40 మేకలు, 50 గొర్రెలకు పశువైద్యం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పశువులకు సైతం పశువైద్య షెడ్లలో రాత్రుల్లో పొగ వేయడం తదితర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్‌తో పాటు డిల్లీకుమారి, వెంకటేష్, హేమాద్రి, హేమ, హరీష్, ప్రవీణ్, మురళి, రైతులు పాల్గొన్నారు.

## బ్యాంకులో నగదు చెల్లింపు దారులు అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ

**సత్యవేడు, జనవరి 29 ప్రభాతవార్త:** సత్యవేడు సర్కిల్ పరిధిల ఖాతాదారులు ఎవరైనా సరే పెద్ద మొత్తంలో నగదును బ్యాంకులో జమ చేయాలన్న లేదంటే బ్యాంకు నుంచి నగదును డ్రా చేసుకుని తీసుకునిపోవాలన్న అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక ఎస్ఐ సాయినాథ్‌చౌదరి సూచించారు. అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లేటప్పుడు గోప్యత పాటించడంతో పాటు మరొకరుని తోడుగా తీసుకెళ్లాలని ఆయనతెలిపారుపైగాఅధిక మొత్తంలో నగదు చేతిలో పెట్టుకుని పట్టణంలో చక్కర్లు కొట్టడం తగదన్నారు.

## టీటీడీ ప్రతిష్టను దిగజార్చిన వైసీపీ ప్రభుత్వం - ఎమ్మెల్యే

**వడమాలపేట, జనవరి 29 ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వ పాలనలో తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడి టీటీడీ ప్రతిష్టను దిగజార్చారని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విమర్శించారు. గురువారం సాయంత్రం మండల కేంద్రమైన వడమాలపేటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 68 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డులు తయారు చేసి శ్రీవారి భక్తులకు



పంపిణీ చేసి హిందూ మనోభావాలు దెబ్బతీసి మహా పాపం మూట కట్టుకున్నారని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో వాడింది ముమ్మాటికి కల్తీ నెయ్యి అని సిట్ అధికారులు తేల్చిన వైసీపీ నాయకులు ప్రజలను, భక్తులను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వడమాలపేటలోని ఆంజనేయస్వామి ఆలయంను ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ శుభ్రపరచి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నాయకులు ధనంజయలు నాయుడు, దాముయాదవ్, శివరాయల్, హేమావతి, లక్ష్మిప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ టిటిడి ప్రాణదాన పథకం క్రింద 387 మంది పేద రోగుల ఎంపిక



**తిరుపతి హెల్త్, జనవరి 29, ప్రభాతవార్త**శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో గురువారం సాయంత్రం 4.00 గంటలకు ప్రాణధాన మీటింగ్ స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం కమిటి హాల్ నందు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ అధ్యక్షతన జరిగింది. బర్డ్ హాస్పిటల్ డా. వెంకారెడ్డి, గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్ డా. శ్రీనివాస్, టిటిడి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కుసుమకుమారి, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, ఆర్ఎంఒ డా. కోటిరెడ్డి, శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాల డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి, స్విమ్స్‌కు చెందిన సంబంధిత విభాగాధిపతులు డాక్టర్లు, సిబ్బంది పాల్గొని 387 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేయడం జరిగింది. పేషంట్ల యొక్క ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను వారి అర్హతలను బట్టి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడానికి వివిధ విభాగాల క్రింద ఎంపిక చేయడం జరిగింది. కార్డియాలజీ 06, కార్డియో థొరాసిక్ 29, జనరల్ సర్జరి10, మెడిసిన్ 42, నెఫ్రాలజీ134, న్యూరాలజి 21, న్యూరో సర్జరీ69, గైనకాలజి, 08. సైకియార్టీ01, రేడియేషన్ ఆంకాలజీ 04, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రీలజీ60, సర్జికల్ ఆంకాలజీ, 01, యూరాలజీ 02 మొత్తం 387 మంది పేషెంట్లను ఎంపిక చేయడం జరిగింది. పేద రోగులకు ప్రాణదానం క్రింద ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడానికి ఆర్థిక సహాయం చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి ఈ సందర్భంగా పేషంట్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి చేయూతనిచ్చే టిటిడి ప్రాణదాన పథకానికి దాతలు, సంస్థలు సహృదయంతో ముందుకు వచ్చి విరివిగా విరాళాలు అందించలన్నారు.

## భారతీయ విద్యా భవన్‌చే 18వ పుస్తక ప్రదర్శన



**తిరుపతి హెల్త్, జనవరి 29, ప్రభాతవార్త** తిరుపతి భారతీయ విద్యా భవన్ ఆధ్వర్యంలో 18వ పుస్తక ప్రదర్శన ఈ నెల 31వ తేది ఆదివారం నుంచి ఫిబ్రవరి 8వ తేది వరకు మధ్యాహ్నం 1.00 గంటల నుంచి రాత్రి 9 గంటలకు వరకు శ్రీ పండిట్ జనహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ గ్రౌండ్స్, స్విమ్స్ దగ్గర నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా మాజీ చీఫ్ విజిలెన్స్ కమీషనర్ ఆఫ్ ఇండియా కెవి చౌదరి, ఐఆర్ఎస్, విశిష్ఠ అతిథులుగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ సంచాలకులు ఆచార్య ఉమ వెన్నం, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ పాల్గొంటారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారతీయ విద్యాభవన్, తిరుపతి కేంద్ర వైస్ - చైర్మన్ అనిల్ కుమార్ సింఘాల్ అధ్యక్షత వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో దాదాపుగా 90 స్టాల్స్‌లో తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రచురణలు, భవన్స్ ప్రచురణలు, నేషనల్ బుక్ ట్రస్ట్ పబ్లికేషన్ డివిజన్, సుప్రీం లా హౌస్, వావిళ్ళ రామస్వామి ప్రచురణలు, రచనలు, డ్రీం ఇన్ఫో ఇండియా, చైతన్య బుక్ హౌస్, సైన్స్ యూనివర్స్, నవరత్న బుక్ హౌస్, నిహిల్ పబ్లికేషన్స్, విశాలాంధ్ర బుక్ హౌస్, రుద్రయ్య బుక్ సెల్లర్స్ తదితర ప్రచురణలు ప్రదర్శనకు ఉంచబడుతాయన్నారు. పుస్తకాభిమానలు, పుస్తక ప్రియులు, పరిశోధక విద్యార్థులు, పరీక్షార్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భారతీయ విద్యాభవన్, సంచాలకులు కోశాధికారి డా. నడింపల్లి సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుండి 7.30 గంటలకు వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. ఫిబ్రవరి 1వ తేది తెలుగు సాహిత్య వేదికకు ముఖ్య అతిథిగా శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ కాలేజీ మాజీ ఆచార్యులు డా. పివిరంగనాయకులుపాల్గొంటారు.విశిష్ట అతిథిగా ప్రసిద్ధ రచయిన ఆర్‌సి కృష్ణస్వామి రాజు పాల్గొంటారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రోజా

**విజయపురం, జనవరి 29 ప్రభాతవార్త:**

మండలంలోని సామిరెడ్డి కండ్రిగ సర్పంచ్ సుబ్రహ్మణ్యం తల్లి చెంగమ్మ ఇటీవల మృతి చెందింది. ఈ సందర్భంగా గురువారం వారి స్వగ్రామమైన గొల్లకండ్రిగ గ్రామానికి మాజీ మంత్రి రోజా వెళ్లి చెంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి గోవర్ధన్‌నాయుడు, రైతు విభాగ కార్యదర్శి గుణశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ భర్త వెంకటేష్, వైస్ ఎంపీపీ బాలాజీ, మండల కన్వీనర్ శివరాజు, సర్పంచ్‌లు కుమార్, సుధాకర్, మండల నాయకులు ప్రసన్నకుమార్, జిల్లు దాసు, అరుణాచలం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నార

## మంత్రి లోకేష్‌ను కలసిన జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి

**విజయపురం, జనవరి 29 ప్రభాతవార్త:**

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని విజయపురం మండలానికి చెందిన టీడీపీ జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిభాస్కర్‌రాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎర్రబాలెం చెరువులో పూడిక తీత

**- పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ**



సూళ్లూరుపేట, జనవరి 29 ప్రభాతవార్త: పట్టణంలోని ఎర్రబాలెం చెరువులో పూడిక తీత పనులను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. మార్నింగ్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఎర్రబాలెం చెరువు కట్ట మీద నివసిస్తున్న ప్రజలు చెరువులో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు చేరుకుని దోమల బారిన పడి అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆమె స్పందించి మున్సిపల్ కమిషనర్ చిన్నయ్యను యుద్ధప్రాతిపదికన పూడిక తీత పనులు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు గురువారం ఉదయం నుంచే పూడిక తీత పనులకు శ్రీకారంచుట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల విజ్ఞప్తి మేరకు పూడిక తీత పనులు చేపట్టడం జరిగిందని, ప్రజలు కూడా తమ అవసరాల దృష్ట్యా చెత్తను వేసి తిరిగి పూడికను పెంచవద్దంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్ వెంకటేష్ యాదవ్, ఆలీభాయ్, కొండలరావు, రాజశేఖర్, జోగేశ్వరరావు, కమిషనర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత : డిఎస్పీ



సూళ్లూరుపేట, జనవరి 29 ప్రభాతవార్త: రోడ్డు భద్రత మనందరి బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు అన్నారు. గురువారం స్థానిక శ్రీ గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు భద్రత సూచనలను ప్రతి ఒక్కరు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఒక బస్సు డ్రైవర్ తన కుటుంబంతో పాటు బస్సులో ఉండే 50 మంది ప్రయాణికుల భద్రతపై దృష్టి ఉంచి డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీఎస్పీ చెంచుబాబు చేతులు మీదుగా డ్రైవర్లకు ట్రైనింగ్ కోర్సు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు, ఆర్టీఓ అనిల్‌కుమార్, తహశీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల భూములపై పెద్దల డేగ కన్ను



పెళ్లకూరు, జనవరి 29 ప్రభాతవార్త: భూమిలేని నిరుపేద దళితులమైన మేము గత కొన్ని సంవత్సరాలుగా అనాధీనంగా ఉన్న ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా మని అలాంటి ఈ భూములపై కొంత మంది పెత్తందారులు కన్ను పడింద న్నారు. ఆ భూములను ఆక్రమించి జెసిబిల సహాయంతో చదును చేసికుని ఆక్రమించుకుంటున్నారంటూ ముమ్మారెడ్డి గుంట పంచాయతీకి చెందిన గ్రామస్తులు గురువారం పెళ్లకూరు మండలంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించి తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణకు తమ గోడు విన్నవించుకున్నారు. పుల్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం1లో సుమారు 80 ఎకరాల ప్రభుత్వ భూమి అనాధీనంగా ఉంది. ఈ ప్రభుత్వ భూమిని మూమ్మ రెడ్డి గుంట పంచాయతీకి చెందిన దళితులు గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటుండగా, ఇప్పుడు పుల్లూరు పంచాయతీకి చెందిన కొంతమంది భూస్వాములు ఈ భూములను ఆక్రమించుకోగా వివాదం ముదిరింది. గురువారం నాడు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీని నాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## లడ్డును అపవిత్రం చేసిన వైసిపి



నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా ప్రతిష్ట కలిగిన తిరుమల లడ్డును కల్తీ చేసి అపకీర్తి తెచ్చిపెట్టారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, వైసీపీ నేతలను తీవ్రంగా విమర్శించారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. తిరుమల కల్తీ నెయ్యి విషయమై ఉన్నత న్యాయస్థానం నిర్ధారిస్తూ అందులో ఒక్క చుక్క పాలులేకుండా రసాయనాలతో తయారు చేసినట్లు నిర్ధారించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పవిత్రత కలిగిన తిరుమలకు అపకీర్తి తెచ్చేలా అప్పటి వైసీపీ ప్రభుత్వం వ్యవహరించదని ఎద్దేవ చేశారు. తిరుపతి లడ్డు విషయమై వైసీపీకి చెందిన జగన్ మోహన్ రెడ్డితో పాటు నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో అనేక స్కామ్‌లు జరిగాయన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి కల్తీ నెయ్యి విషయం చిన్నదని మాట్లాడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, గడ్డం మధుసూదన్ రెడ్డి, పసల గంగ ప్రసాద్, ధనంజయ, చక్రపాణి పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూల తయారీలో అపచారం జరిగింది వాస్తవమే



వెంకటగిరి, జనవరి 29 ప్రభాతవార్త: తిరుమల లడ్డూల తయారీలో వైసీపీ ప్రభుత్వంలో అపచారం జరిగింది వాస్తవమని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని తూర్పు వీధిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాన్ని టిడిపి బిజెపి జనసేన నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, కాళహస్తి బోర్డు సభ్యురాలు కౌసల్యమ్మ, జనసేన నాయకులు అనిల్ కుమార్, రాధమ్మ, టిడిపి నాయకులు చెంగారావు, వెంకటాచలం, మురళి తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు తయారీలో మహా పాపం జరిగింది

బాలాయపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: ప్రపంచంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన తిరుమల లడ్డులో జరిగిన అవినీతిపై టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యం నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడులు బాలాయపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు రావి సత్యం నాయుడు మాట్లాడుతూ పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదంలో నేతిని కల్తీ చేయడం దారుణమన్నారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు క్లస్టర్ ఇంచార్జి కూని శ్రీహరి, జడపల్లి కోటేశ్వర గౌడ్, కూని శ్రీహరి, పులకంటి మురళి, రావి సత్యం నాయుడు,రావి మస్తాన్ నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, కాలగందా వెంకటాద్రి, తాళ్లూరు ప్రసాద్ చౌదరి, మాధవయ్య నాయుడు, శ్రీధర్, పెంచలయ్య ,రాపూరు శ్రీనివాసులు, వేళ్ళ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణ అత్యంత కీలకం



నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త: నాయుడుపేట, తిమ్మాజి కండ్రిగ, మేనకూరులో గురువారం సామూహిక ఎలుకలు నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అసిస్టెంట్ ఆఫ్ డైరెక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ ఎలుకల వలన పంటలకు దాదాపు 10, 15 నష్టం కలుగుతుందని అందుబాటులో ఉన్న అన్ని సమగ్ర నివారణ పద్ధతులను సామూహికంగా అవలంబించడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ యం నాగార్జునసాగర్, ఏవో గణేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు వంశి, వెంకట కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

## సామూహికంగా ఎలుకలను నివారించుకోవాలి



వెంకటగిరి, జనవరి 29 ప్రభాతవార్త: మండలం నందుగల రైతు సేవ కేంద్రాల పరిధిలో యాతలూరు క్లస్టర్ నందు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ పి అనసూయ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి సంబంధించి సబ్సిడీలో రైతులకు బ్రోమోడయోలిన్ మందు ప్రాధాన్యతను వివరించి రైతులకు సబ్సిడీలో అందించారు. బ్రోమో డయోలిన్ 0.25 విషపుఎరను తయారు చేయు విధానంను రైతులకు తెలియజేయడమైనది అంతే కాకుండా 500 గ్రాముల బ్రోమో డయోలిన్ తయారు చేయుటకు 482 గ్రాముల నూకలు, 10 గ్రాముల నూనె, 8 గ్రాముల బ్రోమోడయోలిన్ మొత్తం 500 గ్రాముల విషపు ఎర 10 గ్రాములు చొప్పున మొత్తం 50 ప్యాకెట్లు ఒక హెక్టారు పొలము నందు ఎలుకులను నివారించుటకు ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులు గురుబ్రహ్మం, ఏఈవో రామ్మోహన్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శ్రీవారి ప్రసాదాల్లో కల్తీ జరుగలేదు

**- ప్రమాణంకు సిద్ధం, దేశం నాయకులు సిద్ధమా!**

**- చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి సవాల్**



చిత్తూరు, జనవరి 29 ప్రభాతవార్త: తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో ఎక్కడా ఎలాంటి కల్తీ జరుగలేదని, శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో కల్తీ జరుగలేదని తాము శుక్రవారం శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా వున్నామని, కూటమి నాయకులు ప్రమాణానికి సిద్ధమా అని చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి సవాల్ విసిరారు. చిత్తూరు నియోజవకర్గ వైకాపా కార్యాలయంలో శుక్రవారం చిత్తూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఎంసి విజయానందరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదాల్లో ఎక్కడా కల్తీ జరుగలేదని సాక్ష్యాత్తు సుప్రీంకోర్టు చెప్పినా ప్రజలను తప్పుత్రోవ పట్టించేవిధంగా కూటమి పార్టీల నాయకులు లేని పోని ఆరోపణలు చేసి రద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా నాయకులు శుక్రవారం కాణిపాకం ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా వున్నామని, కూటమి నాయకులు సైతం శుక్రవారం ప్రమాణం చేయడానికి సిద్ధపడాలని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైకాపా మహిళా నాయకులు గాయత్రిదేవి, వైకాపా నాయకులు జ్ఞానజగదీష్, కెపి శ్రీధర్, రాహుల్‌రెడ్డి, అంజలీరెడ్డి, విజయసింహారెడ్డి, కృపారెడ్డి, మనోహర్‌రెడ్డి, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డికి హైకోర్టు బెయిల్ పై వైసిపి శ్రేణులు సంబరాలు



తిరుపతిరూరల్, జనవరి29 ప్రభాతవార్త: వైయస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఎట్టకేలకు న్యాయం దక్కిందని తిరుపతిరూరల్ వైసిపి మండలాధ్యక్షుడు కొత్తపాటి మునీశ్వరరెడ్డి అన్నారు. అక్రమ మద్యం కేసులో 226రోజుల పాటు జైలు జీవితం గడిపిన చెవిరెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ కీలకతీర్పు వెలువరించిదన్నారు. చెవిరెడ్డికి బెయిల్ మంజూరైన సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వైసిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. వైయస్సార్‌సిపి నేతలు, నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పటాకులు, బాణా సంచాలు పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. మునీశ్వరరెడ్డి మాట్లాడుతూ బెయిల్ ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ, అక్రమ నిర్బంధంలో ఉంచినట్లు వైయస్ఆర్‌సిపి ఆరోపిస్తోంది. ప్రజల పక్షాన నిలబడే నాయకులను అక్రమ కేసులతో అణచివేయాలన్న ప్రయత్నాలకు హై కోర్టు తీర్పు గట్టి చెంపదెబ్బ అని వైసిపి నేతలు వాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి, వైయస్సార్‌సిని శ్రేణులు ఉపేంద్రరెడ్డి, అవిలాల లోకనాథరెడ్డి, సర్పంచ్‌లు చిన్నియాదవ్, దామినేటి కేశవులు, మన్నూరు శివ, ఓటేరు రాజ, రామాపురం భానుప్రకాష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తమ్మిరెడ్డి, సిద్దారెడ్డి, గోవిందరెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్లం ఆలయానికి అందమైన రోడ్లు

**- శివరాత్రి లోపల పూర్తి చేయాలని ఇంజనీర్‌కు కలెక్టర్ ఆదేశం**



ఏర్పేడు,జనవరి 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో వెలసిన గుడిమల్లం అనందవల్ల సమేత పరశురామేశ్వరుని ఆలయాభివృద్ధికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సానుకూలంగా స్పందించినట్లు చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఐఒ రామచంద్రారెడ్డిలు గురువారం మీడియాకు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు జిల్లా కలెక్టర్‌ను కలసి అభివృద్దికి సంబంధించి శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి లక్ష్యాలు,సూచనలను కలెక్టర్ దృష్టికి తెచ్చినట్లు వివరించారు.ఈ నేపధ్యంలో కలెక్టర్, ఇంజనీర్ వెంకటరమణకు ఆదేశాలిస్తూ శివరాత్రి లోపల పూర్తి చేయాలని ఆదేశించినట్లు వివరించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందటానికి రహదారులే మార్గమన్నారు. కాబట్టి ఆలయానికి వచ్చే రోడ్లుతో పాటు ఇంటర్నల్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి చర్చించినట్లు వివరించారు. ప్రధానంగా సిసి రోడ్లు, పాపానాయుడుపేట బైపాస్ రోడ్డు గురించి కలెక్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, ఆలయం పరిసరాల్లో చుట్టూ ఉన్న రోడ్లకు సంబంధించి వివరించగా కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

## కల్తీ నెయ్యి వ్యవహారంపై టిడిపి నేత ధ్వజం



శ్రీకాళహస్తి, జనవరి 29 ప్రభాతవార్త: టీటీడీలోని కల్తీ నెయ్యి గత వైసీపీ ప్రభుత్వంలో అనే అంశంపై శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంను గురువారం రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో కల్తీ నెయ్యితో స్వామివారి ప్రసాదాలను తయారు చేయించారు అని నిర్ధారించినటువంటి సుప్రీం కోర్ట్ వేసినటువంటి సిబిఐసిట్ ధ్రువీకరించిందని, దీనికి ఏం సమాధానం చెప్తారని జగన్ మోహన్ రెడ్డిని నిలదీస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటసుబ్బయ్య ,పార్లమెంటు యువత అధికార ప్రతినిధి రాఘవులు యాదవ్, పార్టీ నాయకులు శంకర్ నాయుడు, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలను అపవిత్రం చేసిన వారు విమర్శించటమా?

**మీడియా సమావేశంలో ఎంఎల్‌ఏ**




శ్రీకాళహస్తి,జనవరి 29 ప్రభాతవార్త: ఐదేళ్ళ పరిపాలనను పవిత్రమైన తిరుమల పవిత్రతను మంటకలిపిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి ఆయన నేడు తగుదనమ్మా అంటూ విమర్శలు చేయటం హేయమైన పని అని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి శివవెత్తారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఘాటైన విమర్శలు చేసారు.'పాలు లేని నెయ్యి: భక్తిలేని వైకాపా పాలన'అంటూ ఎద్దేవా చేసారు.వైకాపా పాలనలో ఎలా తిరుమలేశుని భ్రష్టుపట్టించారో కళ్ళకు కట్టినట్లు సిట్ తన నివేదికలో పేర్కొందన్నారు. చుక్కపాలు లేకుండా కేవలం రసాయనాలతో తయారు చేసి కల్తీ నెయ్యితో కోట్లాది లడ్డులను తయారు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసారని ధ్వజమెత్తారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో రూ.1.61కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేయగా, అందులో 60లక్షల కిలోల నెయ్యి కల్తీతో 20.01కోట్ల లడ్డులు తయారు చేసి భక్తులకు అందించి తీరని ద్రోహం చేసారన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, తొట్టంబేడు అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజా నాయుడు,శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు పాల్గొన్నారు.

## వినోదాత్మక చిత్రం "సుమతి శతకం.

తిరుపతి రవాణ, జనవరి 29 ప్రభాతవార్త: నూతన హీరో హీరోయిన్లు నటించిన వినోదాత్మక చిత్రం సుమతి శతకం అని ఆ చిత్రం దర్శకులు ఎంఎం నాయుడు, నిర్మాత పి. సాయి సుధాకర్ తెలిపారు.ఆ చిత్ర ప్రమోషన్‌లో భాగంగా గురువారం తిరుపతికి వచ్చిన వారు, తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతిలో విలేకరులతో మాట్లాడుతూ ఇది దైవంస అంశాన్ని జోడించిన చిత్రమని, పురాణ చిత్రం కాదని,ఈ టైటిల్ చిత్ర కథను అనుసరించి పెట్టిందన్నారు.హీరో అమరదీప్ చౌదరి,హీరోయిన్ శైలి మాట్లాడుతూ ఈ సినిమా పూర్తి వినోదభరతమైనదని, థ్రిలర్, రొమాంటిక్ అన్ని కలగాల్సిన చిత్రం అని తెలిపారు. ఇప్పటికి అనేక ప్రేమ కథ చిత్రాలు వచ్చేయని,వినోదంతో కూడిన సరికొత్త ప్రేమ కథ ఈ చిత్రం ద్వారా అందిస్తున్నామన్నారు. వెల్లడించారు. ఫిబ్రవరి 6వ తేదీ విడుదలయ్యే ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. అనంతరం తిరుపతిలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఆ చిత్రం ట్రైలర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నటులు తేజ, మహేష్ నిట్ట, తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరుని ఏకాదశి ఉత్సవ వేడుకలు



నారాయణవనం, జనవరి 29 ప్రభాతవార్త: కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో గురువారం ఏకాదశి ఉత్సవంతో ఆలయం కిటకిటలాడింది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, శుద్ధి, పుణ్యవచనం, గంట, అర్చన, బలి, తోమాలసేవ, నిత్యకైంకర్య పూజ కార్యక్రమాల అనంతరం పాలు, పెరుగు, నెయ్యి వంటి సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవారిని మాడవీధుల్లో ఊరేగించారు.

## ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారుచేద్దాం : ఎమ్మెల్యే



తిరుపతి విద్య,జనవరి 29 ప్రభాతవార్త: ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్తను తయారుచేయాలనే సంకల్పంలో భాగంగా తిరుపతిలో డ్వాక్రా మహిళచే ఏర్పాటుచేసిన ఛాయ్ రాస్తా అవుట్‌లెట్‌ను గురువారం తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. నాణ్యతే ప్రధానంగా కార్పొరేట్ తరహాలో ఏర్పాటైన ఛాయ్ రాస్తా అవుట్ లెట్‌ను తిరుపతి శ్రీనివాసం కొర్లగుంట మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేశారు.ఇక్కడ చాయ్ రుచిగా,శుచిగా చక్కగా ఉన్నాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రశంసించారు. మెప్మా ఐఐఎం గ్రాడ్యుయేట్ల భాగస్వామ్యంతో రూపొందించిన చాయ్ చాలా సరికొత్తగా ఉందని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జాల ఎఫ్రాఇమ్, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, సుమన్ బాబు, మునస్వామి, సుధా, వినోద్,శిరీష,రాధా, పవన్,ప్రభు,జిన్నా రియాజ్, జిల్లా ఎల్‌హెచ్ ప్రమీల, కార్పొరేషన్ సిపిఎంఎస్ కృష్ణవేణి, సోమకుమార్ ,మెప్మా ప్రజా సంబంధాల అధికారి బి మహేష్, సిఓస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో సదస్సు

యూనివర్సిటీ(తిరుపతి),జనవరి 29ప్రభాతవార్త: పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ప్రాజెక్ట్ పరిశోధకుల ఆధ్వర్యంలో ఉన్నత విద్యా సంస్థల్లో హరిత ఆవిష్కరణల వాణిజ్యీకరణపై రెండు రోజుల సదస్సు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ఆచార్య ఏకాంబరం బాలరామన్ హరిత సాంకేతికతల అభివృద్ధిలో పరిశోధన మరియు పేటెంట్ల పాత్రపై ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం జరిగిన ప్యానల్ చర్చలో ఆచార్య డాక్టర్ అనురాధ, ఆచార్యులు డాక్టర్ ఏకాంబరం బాలరామన్, డా.ఈశ్వరయ్య రామిరెడ్డి, అంబ్రిష్ సక్సేనా విశ్వవిద్యాలయాల హరిత పేటెంట్ల వాణిజ్యీకరణలో ఎదురయ్యే సవాళ్లపై చర్చించారు. మధ్యాహ్నం ప్రొఫెసర్ డా.షిహాబుద్దీన్ ఎం. మాలియెక్కల్ నానో టెక్నాలజీని ప్రయోగశాల నుంచి మార్కెట్‌కు తీసుకెళ్లే విధానాలను వివరించగా, ప్రొఫెసర్ వి.రాజ్యలక్ష్మి హరిత ఆవిష్కరణలు, విధాన రోడ్‌మ్యాప్‌పై ఉపన్యాసం ఇచ్చారు. చివరగా ప్రొఫెసర్ ఎం. విద్యావతి, ప్రొఫెసర్లు దారా అజయ్, అరవింద్ పాండే, మిస్టర్ చార్ల్స్ అవినాష్ పాల్గొన్న "ఆర్థిక అడ్డంకులను అధిగమించడం మరియు పరిశ్రమలతో అనుసంధానాన్ని బలోపేతం చేయడం ద్వారా అకాడమియా–ఇండస్ట్రీ మధ్య గ్యాప్‌ను తగ్గించడం"అనే అంశంపై ప్యానల్ చర్చతో పాటు అతిథుల సన్మానంతో కార్యక్రమం ముగిసింది.

## ఎస్పిడిసిఎల్ ఉద్యోగుల కోసం...ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ యాప్

తిరుపతి, జనవరి 29 ప్రభాతవార్త: ఎస్‌పిడిసిఎల్ ఉద్యోగుల కోసం ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) అటెండెన్స్ యాప్ ను రూపొందించామని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి గురువారం తెలిపారు. విద్యుత్ వినియోగ దారులకు మరింత మెరుగైన సేవలను అందించడంతోపాటు ఉద్యోగుల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి ఈ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. కార్యాలయంలో 229 మంది ఉద్యోగులతోపాటు పొరుగుసేవల సిబ్బందికి కూడా ఫిబ్రవరి 1వతేదీ నుండి ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానం అమలులోకి వస్తుందన్నారు. సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కార్యాలయాల్లో కూడా అమలులోకి తీసుకువస్తామని సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

## సామూహిక ఎలుకల నివారణకు అవగాహన



వాకాడు, జనవరి 29 ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టడం జరిగినదని మండల వ్యవసాయ శాఖ అధికారిని దీప తెలిపారు. గురువారం నెల్లిపూడి రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి దీప మాట్లాడుతూ 482 గ్రాముల నూకలకు గాను 8 గ్రాముల బ్రోమోడయోలిన్ మందు, 10 గ్రాముల నూనె కలిపి వాటిని చిన్న పొట్లాల రూపంలో పొలంలోని కలుగల వద్ద పెట్టాలని తెలియజేశారు. అన్ని రైతు సేవకేంద్రాలలో ఎలుకల మందు అందుబాటులో ఉన్నదని అవసరమైన రైతులు పొందగలరు అని తెలియజేశారు.

## ఏపీ మోడల్ స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు



తడ, జనవరి 29 ప్రభాతవార్త: మండలం అక్కంపేట ఏపీ మోడల్ స్కూల్ కు ప్రత్యేక గుర్తింపు లభించింది ప్రభుత్వం ప్రకటించిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రేసింగ్ ఇండియా పాఠశాల జాబితాలో ఏపీ మోడల్ స్కూల్ అక్కంపేట పాఠశాల ఎంపికైంది. ఈ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం స్వయంగా గుర్తింపు ఐకార్డులను ముద్రించి ఇచ్చారు. విద్యార్థులకు ఐకార్డులను గురువారం మండల విద్యాశాఖాధికారులు వేములు మల్లికార్జున రావు మరియు పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు చక్కగా చదువుకొని పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత కావాలని కోరారు.

## కక్షతోనే సీఐ బాబి అరెస్ట్



నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త: అరాచకాలకు, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి అని మున్సిపల్ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ రఫీ తీవ్రంగా విమర్శించారు. కక్షకట్టి సత్యనారాయణరెడ్డి అక్రమ మద్యం వ్యాపారాలకు అడ్డుతగులుతున్నారని కుట్రపూరితంగా వ్యవహరించి టార్గెట్ చేసుకుని ట్రాఫ్‌లోకి దించి సీఐ బాబిపై అక్రమ కేసులు బనాయించారని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పసల గంగాప్రసాద్, దార్ల రాజేంద్ర, నానబాల సుబ్బారావు, బల్లి ముత్యాలయ్య, చిందేటి సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం




తడ,జనవరి 29 ప్రభాతవార్త: వాహనాలు అతివేగంగా, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ప్రమాదాలను నియంత్రించాలని సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ డ్రైవర్లకు సూచించారు.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం అపాచీ పరిశ్రమ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ,తడ ఎస్ఐ కొండప్ప నాయుడు, ఆర్టీవో అనిల్ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి విడుదలపై పూజలు చేసిన నాయకులు



నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త: చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైయస్ జగన్మోహన్ రెడ్డి సన్నిహితుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై విడుదలైన సందర్భంగా నాయుడుపేటలో విజయ గణపతి దేవస్థానం నందు 116 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం పిచ్చిరెడ్డి తోపులోని విజయ గణపతి ఆలయంలో ప్రముఖ సీనియర్ నాయకులు ఒకప్పుడు తటస్థ నాయకుడు సీనయ్య, సేన రాష్ట్ర అధ్యక్షుడు విపి కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చెవిరెడ్డికి బెయిలు మంజూరు చేయడంలో జాప్యం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాన ప్రతాప్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, వి.సునీల్ కుమార్‌రెడ్డి, (బాబి) రఘురామిరెడ్డి, పేట చంద్రారెడ్డి, శిరసునంబేడు గోపాల్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి, జలీల్ భాషా, మహిళా నాయకురాలు పసల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఏఈకి ఘన సన్మానం



నాయుడుపేట, జనవరి 29 ప్రభాతవార్త : నాయుడుపేట టౌన్ పరిధిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించినందుకు గాను విద్యుత్ శాఖ ఏఈ శివశంకర్‌కి ఎస్పీడీసీఎల్ తిరుపతి జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎస్‌పిడిసిఎల్ తిరుపతి జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్ రావు వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్న సందర్భంగా నాయుడుపేట ఈఈవై శ్రీనివాసులు, డిప్యూటీ ఈఈ కె.వి వరప్రసాద్‌రెడ్డిలు అభినందిస్తూ శాలువాలతో పూలమాలతో సత్కరించారు. టౌన్ సెక్షన్‌లో ఉత్తమ అవార్డులు అందుకున్న లైన్ మాన్ సంజాని భాష, అసిస్టెంట్ లైన్ మెన్ మధు, జూనియర్ లైన్ మెన్ కంట్లం రామ్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట కృష్ణయ్య వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, లైన్మెన్‌లు ప్రభాకర్, కృష్ణ, చంద్ర రాజు, సుధీర్, గోపి, గురవయ్య, వంశీ, ఆదిల్, ముని, గోపి కుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.